KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 159 | శుక్రవారం 09-05-2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-





# గగన్‌యాన్ వ్యోమగామిని వెనక్కి పిలిపించిన వాయుసేన



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ప్రభావం వ్యోమగాములపై కూడా చూపుతుంది. ఈ ఉద్రిక్త పరిస్థితుల మధ్య, భారత్ తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ బృందంలోని సభ్యుడు గ్రూప్ కెప్టెన్ అజిత్ కృష్ణన్ ను వాయుసేన తిరిగి పిలిపించిందని ఆయన స్వయంగా వెల్లడించారు.

2 లో

# "భారత్‌కి దాడి చేసే హక్కు ఉంది" పాక్‌పై బ్రిటీష్ ఎంపీ ప్రీతి పటేల్ మద్దతు


## పహల్గామ్ ఉగ్రదాడిపై భారత ప్రతీకారాన్ని సమర్థించిన యూకే పార్లమెంట్ సభ్యురాలు



పహల్గామ్ ఉగ్రవాద దాడికి భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ చర్యలను బ్రిటన్ పార్లమెంట్ సభ్యురాలు ప్రీతి పటేల్ బహిరంగంగా మద్దతు తెలిపారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేయడం న్యాయమైన చర్యేనని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ఆధారిత ఉగ్రవాద ముప్పు సుదీర్ఘకాలంగా భారత్‌తో పాటు పాశ్చాత్య దేశాలకు సైతం బెదిరింపుగా మారిందని అన్నారు.

2 లో

# పాక్ డ్రోన్ దాడులు.. పాకిస్థాన్ యుద్ధ విమానం నెలమట్టం!



భారతదేశం, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత తారాస్థాయికి చేరుకుంది. గురువారం రాత్రి పాకిస్థాన్ జమ్మూ, జైసల్మేర్, పఠాన్‌కోట్ సహా అనేక నగరాలపై క్షిపణులతో దాడి చేసింది. అయితే.. భారతదేశ వాయు రక్షణ వ్యవస్థ S-400 క్షిపణులను గాల్లోనే కూల్చివేసి దాడిని అడ్డుకుంది. అలాగే.. పాకిస్థాన్ ఎఫ్-16 ఫైటర్ జెట్‌ను భారత్ కూల్చివేసింది. జమ్మూ, పఠాన్‌కోట్, షాపూర్, మాధోపూర్, ఫిరోజ్‌పూర్, జైసల్మేర్‌లో పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. దాడి జరిగిన వెంటనే, జమ్మూతో సహా అన్ని ప్రాంతాలలో సైరన్లు మోగడం ప్రారంభించాయి.

2 లో



# హైడ్రా అంటే కూల్చడమే కాదు..

## ప్రజల రక్షణే అసలైన లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి

- రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో హైడ్రాను ఏర్పాటు చేసింది..
- హైడ్రా అధికారులను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా..
- ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ..
- హైడ్రా అంటే పేదల ఇళ్లను కూల్చుతుందని కొంతమంది చిత్రీకరిస్తున్నారు.

రాష్ట్రంలో విపత్తుల నివారణ, ఆస్తుల రక్షణ, పట్టణ అభివృద్ధిలో సమన్వయంతో పనిచేసే 'హైడ్రా' వ్యవస్థపై ప్రజల్లో అపోహలు తొలగించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నగరంలోని బుద్ధ భవన్ లోని రెండో బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి హైడ్రా పట్ల ప్రభుత్వ లక్ష్యాలు, దాని అవసరంపై వివరంగా మాట్లాడారు.

"హైడ్రా అంటే కేవలం పేదల ఇళ్ల కూల్చడం కాదు. అది విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను, ఆస్తులను రక్షించే వ్యవస్థ. వర్షాకాలంలో ఇళ్లలోకి నీళ్లు ప్రవహించి ప్రజలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నప్పుడు తాము వారికి సహాయం చేశాం. కానీ వారి ఆస్తుల నష్టం ఎంతో. అందుకే ముందస్తు చర్యలకే ప్రాధాన్యం ఇవ్వాలని హైడ్రా ఏర్పాటైంది" అని సీఎం అన్నారు.

పురాతన హైదరాబాద్ గురించి మాట్లాడుతూ "ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ. నిజాం పాలనలో ఏర్పడిన నిర్మాణాలు, జంట జలాశయాలు నేటికీ నిలిచివున్నాయి. మనం పాతదాన్ని విస్మరించకుండా, దానిపై బాధ్యత వహించాలి" అని అన్నారు.

హైడ్రా అధికారులను ముఖ్యమంత్రి అభినందిస్తూ, "ప్రభుత్వ వ్యవస్థల్లో సమన్వయంతో పనిచేసేందుకు హైడ్రా కీలకం. రాజ్యాంగానికి ఇప్పటివరకు 100కు పైగా సవరణలు చేసిన సంగతి తెలిసిందే. అవసరాలనుబట్టి పాలనలో మార్పులు అవసరం. అదే దిశగా ఇది ఒక ముందడుగు" అని తెలిపారు.

నగరంలో చెరువులు, నాలాల ఆక్రమణపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం, "లేక్ వ్యూ పేరుతో చెరువుల్లో ఇళ్లు కడుతున్నారు. ఇవే వరదలకు కారణమవుతున్నాయి. ప్రకృతిని వదిలిపెట్టి అభివృద్ధి సాధ్యం కాదు. మూసీ నదిని కూడా సబర్మతి మాదిరిగా పునరుద్ధరించవచ్చు. ఇందుకు హైడ్రా అవసరం" అన్నారు.

హైడ్రాపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, "ప్రకృతి పరిరక్షణే రియల్ ఎస్టేట్ అభివృద్ధికి మౌలికం. 400 ఎకరాల్లో ఐటీ పార్క్ వేస్తే ప్రకృతికి నష్టం జరుగుతుందా? అని ప్రశ్నించారు. హైడ్రాపై విమర్శలు చేయడమే కాకుండా, దాని అవసరాన్ని అర్థం చేసుకోవాలి. ప్రకృతిని కాపాడుతూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడమే హైడ్రా లక్ష్యం" అని అన్నారు.

# ఉగ్రవాదులను ఏరివేయండి.. మా మద్దతు ఉంటుంది..!

## ఎన్నికలప్పుడే రాజకీయాలు .. ఆ తర్వాత అందరం ఒక్కటే -సీఎం రేవంత్ రెడ్డి

భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు జరిగిన ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేం తల్చుకుంటే పాకిస్థాన్ ను మట్టిలో కలిపేస్తాం.. కానీ సంయమనం పాటిస్తున్నామన్నారు.

మీకు స్వాతంత్ర్యం ఇచ్చిందే మేమని.. మేం తల్చుకుంటే పాకిస్థాన్ ప్రపంచ పటంలో ఉండదని హాట్ కామెంట్స్ చేశారు. మా దేశ సింధురాన్ని మీరు తుడిపేయాలనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానమని కౌంటర్ ఇచ్చారు. పహల్గాం టెర్రర్ ఎటాక్, ఆపరేషన్ సిందూర్ అంశంలో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు.

2 లో






# ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తుంది కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు

- ఉద్యోగాల నియామకం ఆలస్యం దుర్మార్గం
- 'దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని పరిస్థితి'
- పదో తరగతి ఫలితాలు, పెళ్లి పేరుతో వాయిదాలు
- ప్రభుత్వం ప్రచారాల కన్నా పని చేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఆగ్రహం

2 లో

# ఫామ్ హౌస్ లో జల్సాలు చేస్తూ.. ప్రభుత్వంపై విషప్రచారం : భట్టి విక్రమార్క



- పేదల పాలన కొనసాగుతోంది, దొరల హయాంకు ఇక స్థానం లేదు
- ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు - కొత్త మెడికల్ కళాశాలలకు భూమిపూజ
- ఇందిరమ్మ ఇళ్లకు రూ. 22,500 కోట్లు, రైతులకు రూ. 22,000 కోట్లు రుణమాఫీ
- ఎన్ని అప్పులున్నా.. సంక్షేమ పథకాల అమలు -డిప్యూటీ సీఎం భట్టి

2 లో

## నేటి మాట

నేను నా వైఫల్యాలకు అధిపతిని
నేను విఫలం చెందకపోతే ఎలా నేర్చుకుంటాను



- సర్ సి.వి. రామన్

# ఎవ్వరిని వదలం..



2 లో

- సప్త సముద్రాల అవతల ఉన్నా చట్టం ముందు నిలబెడతాం"
- అధికారంలోకి వచ్చాక చర్యలు తప్పవని స్పష్టం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, వైసీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దౌర్జన్యాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న అధికారుల పేర్లు రాసిపెట్టండి. ఆ రోజున వారు రిటైర్ అయినా సరే, వదిలిపెట్టం. సప్త సముద్రాల అవతల ఉన్నా చట్టం ముందు నిలబెడతాం," అంటూ ఘాటుగా స్పందించారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అన్నమయ్య, చిత్తూరు, శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల మున్సిపల్, మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలతో జగన్ సమీక్ష నిర్వహించారు. కార్యకర్తల సమస్యలు స్వయంగా విని, వారికి తనపైన నమ్మకం పెంచేలా భరోసా ఇచ్చారు.

# మా సహనాన్ని పరీక్షించవద్దు

## లేకపోతే ప్రతిదాడికి సిద్ధంగా ఉండండి: పాక్‌కు రక్షణమంత్రి రాజ్‌నాథ్ వార్నింగ్



పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలపై భారత్ ఇకపై కఠినంగా స్పందించబోతుందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ కాన్‌క్లేవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసిన రాజ్‌నాథ్, "భారతదేశం సహనాన్ని పరీక్షించవద్దు. రెచ్చగొడితే ప్రతిదాడికి సిద్ధంగా ఉండండి" అంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు.

2 లో



2 లో

# రైతుల బాధలు వినే నాథుడే లేడు

## ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

తెలంగాణలో ఇటీవల జరిగిన అకాల వడగండ్ల వానల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలంలోని పలు గ్రామాల్లో బాధిత రైతులను పరామర్శించిన ఆయన, అక్కడి రైతుల పరిస్థితి హృదయాన్ని కలచివేస్తుందని పేర్కొన్నారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తుంది కాంగ్రెస్ సర్కార్: హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు సంబురం మిగలకుండా చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ (జేటీవో) పోస్టులకు ఎంపికైన 400 మందికిపైగా అభ్యర్థుల నియామక ప్రక్రియలో జాప్యం నిరాశ కలిగించిందన్నారు.

ఈ నియామక ప్రక్రియపై స్పందించిన హరీశ్‌రావు, “అభ్యర్థులు కష్టపడి ఉద్యోగం సాధించారు. కానీ వారికి నియామక పత్రాలు అందకుండా వాయిదాలు వేస్తూ, ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకుంటోంది. ఇది దుర్మార్గ చర్య” అన్నారు. “పది రోజుల్లో ఐదు సార్లు నియామక కార్యక్రమాలు వాయిదా వేయడం శోచనీయం. అభ్యర్థులు ఆశతో హైదరాబాద్‌కి వచ్చి నిరాశతో వెనుతిరుగుతున్నారు” అని ఆవేదన వ్యక్తం చేశారు.

పదో తరగతి ఫలితాలను కూడా “పెళ్లి” పేరుతో వాయిదా వేయడం, ఉద్యోగ నియామకాలకు పూటకో కారణం చెప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటైందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వానికి ఇది తగదని అన్నారు.

“రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రచారాల్ని పక్కనబెట్టి, ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందించాలి” అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో రైతుల బాధలు వినే నాథుడే లేడు: ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్

తెలంగాణలో ఇటీవల జరిగిన అకాల వడగండ్ల వానల వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలంలోని పలు గ్రామాల్లో బాధిత రైతులను పరామర్శించిన ఆయన, అక్కడి రైతుల పరిస్థితి హృదయాన్ని కలచివేస్తుందని పేర్కొన్నారు.

“రాష్ట్రంలో ఇప్పుడు రైతుల బాధలు వినే నాథుడే లేరు. సీఎం రేవంత్ రెడ్డి ముందు బతికిన రైతు నిలబడ్డా, ఆయన చెబుతాడు %–% నన్ను కోసినా రూపాయి లేదు అని. బీజేపీ అయితే రైతులకు అందనంత దూరంలో దాక్కుంది. ఫోన్ చేసి సమాచారం చెప్పినా స్థానిక ఎమ్మెల్యే ఒక్కసారి వచ్చి పలకరించలేదు,” అంటూ ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. “రైతులు ఇదే పరిస్థితిని చూసి కేసీఆర్ సీఎం ఉన్నప్పుడే బాగుండేది అని బాధపడుతున్నారు. తిరిగి తెలంగాణను కాపాడుకుంటామన్న సంకల్పంతో వారు ఉన్నారు,” అన్నారు.

# ఉగ్రవాదులను ఏరివేయండి.. మా మద్దతు ఉంటుంది..!

భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు జరిగిన ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేం తల్చుకుంటే పాకిస్థాన్ ను మట్టిలో కలిపేస్తాం.. కానీ సంయమనం పాటిస్తున్నామన్నారు.

మీకు స్వాతంత్ర్యం ఇచ్చిందే మేమని.. మేం తల్చుకుంటే పాకిస్థాన్ ప్రపంచ పటంలో ఉండదని హాట్ కామెంట్స్ చేశారు. మా దేశ సింధురాన్ని మీరు తుడిపేయాలనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానమని కౌంటర్ ఇచ్చారు. పహల్గాం టెర్రర్ ఎటాక్, ఆపరేషన్ సిందూర్ అంశంలో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు.

ఎన్నికలప్పుడే రాజకీయాలని.. దేశభద్రత విషయానికి వస్తే మేం అందరం ఒక్కటేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు

జవాన్లకు అండగా నిలిచేందుకు అంతా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇండియన్ ఆర్మీకి మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భారీగా జాతీయ జెండాలు ప్రదర్శించారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులర్పించారు.

# ‘ఆపరేషన్ సిందూర్’ కొనసాగుతోంది: రాజ్‌నాథ్ సింగ్

## 100 మంది ఉగ్రవాదులు హతం..



పహల్గాంలో అమాయక పౌరులను పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకలపై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తోన్న పాకిస్థాన్‌కు గట్టిగా బదులు చెప్పింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులతో విరుచుకుపడింది. ఈ ‘ఆపరేషన్ సిందూర్ ’లో కనీసం 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ మేరకు ఆపరేషన్ వివరాలను గురువారం ఆయన అఖిలపక్షానికి తెలియజేశారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

‘ఆపరేషన్ సిందూర్’ గురించి వివరించేందుకు కేంద్రం గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఇందులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. “తొమ్మిది ఉగ్ర స్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు నిర్వహించాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. దీనికి సంబంధించిన మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నాం. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతుందన్న ఈ ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడే వెల్లడించలేం. ఈ ఉద్రిక్తతలను పెంచాలన్న ఉద్దేశం మాకు లేదు. కానీ, పాక్ చ్చగొట్టే చర్యలకు పాల్పడితే మాత్రం.. వెనక్కి తగ్గేదే లేదు. ‘ఆపరేషన్ సిందూర్’ కొనసాగుతుంది” అని వెల్లడించారు.

రాజకీయాలకు తావులేదు: కిరణ్ రిజిజు

సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. “ఆపరేషన్ సిందూర్ వివరాలు, ప్రభుత్వ ఉద్దేశాలను రక్షణమంత్రి ప్రతిపక్ష నేతలకు వివరించారు. అయితే, ఇది కొనసాగుతున్న ఆపరేషన్ గనుక.. సాంకేతిక అంశాలను ఆయన వెల్లడించలేకపోయారు. ప్రతిపక్షాలు అత్యంత పరిణతితో వ్యవహరించాయి. ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ అంశంలో రాజకీయాలకు తావులేదు” అని రిజిజు వెల్లడించారు.

ఐక్యంగా నిలబడుతాం: రాహుల్

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. “ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిపక్షాలు ఐక్యంగా నిలిచి ప్రభుత్వానికి అండగా ఉంటున్నాం. దేశం కోసం కేంద్రం తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, కొనసాగుతోందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు” అని రాహుల్ పేర్కొన్నారు.

# ఎవ్వరిని వదలం..

మొదటి పేజీ తరువాయి

“జగన్ 2.0లో కార్యకర్తలకు పూర్తి న్యాయం”

“కేవలం పార్టీపై ప్రేమతో ఉన్నారని కార్యకర్తలు వేధింపులకు గురవుతున్నారని చూస్తున్నా. ఇకపై అలా జరగనీయం. జగన్ 2.0లో కార్యకర్తలు కేంద్ర బిందువుగా ఉంటారు. వారికి పూర్తి న్యాయం చేస్తాం” అని హామీ ఇచ్చారు.

“చంద్రబాబు పాలనలో భయపెట్టే రాజకీయాలు”

తన ప్రసంగంలో టీడీపీ ప్రభుత్వం మీద ఘాటు వ్యాఖ్యలు చేసిన జగన్, “ఇప్పుడున్న ప్రభుత్వం తప్పుడు కేసులు, నిరాధార ఆరోపణలతో కార్యకర్తలను వేధిస్తోంది. ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రతిరోజు కొత్త డైవర్షన్ ఎత్తుగడలు వేసుకుంటోంది. ఒక్క రోజు తిరుపతి లడ్డూ, మరో రోజు సినీ నటి కేసు... ఇవన్నీ ప్రజల్లో ఉన్న అసంతృప్తిని దాచేందుకు చేస్తున్న ప్రయత్నాలే” అన్నారు.

“ప్రజల్లో ఎదురయ్యే ప్రశ్నలకు టీడీపీ సమాధానం చెప్పలేని పరిస్థితి”

“ప్రజలు అడుగుతున్న ప్రశ్నలుకు టీడీపీ నాయకులు సమాధానం చెప్పలేరు. 15 వేలు, 26 వేలు, 48 వేలు, 36 వేలు... ప్రతి వయసు వర్గం తన నష్టాల్ని అడుగుతోంది.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు” అని జగన్ మండిపడ్డారు.

# పాక్ డ్రోన్ దాడులు.. పాకిస్థాన్ యుద్ధ విమానం నెలమట్టం!

భారతదేశం, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తత తారాస్థాయికి చేరుకుంది. గురువారం రాత్రి పాకిస్థాన్ జమ్మూ, జైసల్మేర్, పఠాన్‌కోట్ సహా అనేక నగరాలపై క్షిపణులతో దాడి చేసింది. అయితే.. భారతదేశ వాయు రక్షణ వ్యవస్థ S–400 క్షిపణులను గాల్లోనే కూల్చివేసి దాడిని అడ్డుకుంది. అలాగే.. పాకిస్థాన్ ఎఫ్–16 ఫైటర్ జెట్‌ను భారత్ కూల్చివేసింది. జమ్మూ, పఠాన్‌కోట్, షాపూర్, మాధోపూర్, ఫిరోజ్‌పూర్, జైసల్మేర్‌లో పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. దాడి జరిగిన వెంటనే, జమ్మూతో సహా అన్ని ప్రాంతాలలో సైరన్లు మోగడం ప్రారంభించాయి. దీని కారణంగా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే ఆ ప్రాంతమంతా కరెంట్ తొలగించారు.

పాక్ దాడి తర్వాత.. భారత యుద్ధ విమానాలు జమ్మూ విమానాశ్రయం నుంచి బయలుదేరాయి. జమ్మూ విశ్వవిద్యాలయం సమీపంలో రెండు డ్రోన్లను కూల్చివేశాయి. ఆర్ఎస్ పురా, అర్నియా, సాంబాలలో పాకిస్థానీ క్షిపణులను యాంటీ–డ్రోన్ వ్యవస్థలు కూల్చివేశాయి. దీనితో పాటు, పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై డ్రోన్ దాడిని కూడా భారతదేశం భగ్నం చేసింది. ఇక్కడ కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పేలుళ్ల శబ్దం విన్న వెంటనే దుకాణదారులు, ప్రజలు తమ ఇళ్ల వైపు పరిగెత్తారు. కొంతమంది పేలుళ్లకు ముందు ఆకాశంలో ఎర్రటి లైట్లు, కాంతిని చూశారు. ఈ దాడికి సంబంధించి ఫోటోలు, వీడియోలను ఒక ఎక్స్ యూజర్ షేర్ చేస్తూ.. “జమ్మూలోని మా ఇళ్లపై క్షిపణులు ఎగురుతున్నాయి. ఇది పుకారు కాదు, నేనే స్వయంగా చూస్తున్నాను. రికార్డ్ చేస్తున్నాను” అని రాశారు. దీంతో ఒక్కసారిగా సోషల్ మీడియాలో వీడియోలు వైరల్‌గా మారాయి. కాగా.. జమ్మూ ప్రాంతంలో పాకిస్థాన్‌కు చెందిన ఎఫ్–16 యుద్ధ విమానాన్ని కూల్చివేసేందుకు భారతదేశం తన అధునాతన వాయు రక్షణ వ్యవస్థను ఉపయోగించింది.

# మా సహనాన్ని పరీక్షించవదు.. లేకపోతే ప్రతిదాడికి సిద్ధంగా ఉండండి: పాక్‌కు రక్షణమంత్రి రాజ్‌నాథ్ వార్నింగ్

పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలపై భారత్ ఇకపై కఠినంగా స్పందించబోతుందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ కాన్‌క్లేవ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసిన రాజ్‌నాథ్, “భారతదేశం సహనాన్ని పరీక్షించవద్దు. రెచ్చగొడితే ప్రతిదాడికి సిద్ధంగా ఉండండి” అంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు.

“భారతదేశం ఎప్పుడూ సంయమనంతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంది. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలన్న మానవతా దృష్టికోణం మాకు ఉంది. కానీ మా సహనాన్ని ఎవరైనా బలంగా పరీక్షించాలనుకుంటే, దానికి తగినదే జరుగుతుంది. పహల్గాం దాడికి భారత్ ప్రతిస్పందనగా చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ ఇందుకు తాజా ఉదాహరణ” అని ఆయన పేర్కొన్నారు.

ఈ ఆపరేషన్‌లో భారత సాయుధ దళాలు చూపిన ధైర్య సాహసాలను మంత్రి రాజ్‌నాథ్ అభినందించారు. “పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను భారత భద్రతా దళాలు నేలమట్టం చేశాయి. భారీగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఇది మన దేశం గర్వించదగిన అంశం. ఆపరేషన్ సిందూర్ అత్యంత ఖచ్చితత్వంతో, అమాయకుల ప్రాణాలకు ఎటువంటి హాని కలగకుండా అమలయింది” అని వివరించారు.

ఈ విజయానికి భారత సాయుధ దళాల వృత్తి నైపుణ్యంతోపాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమే కారణమని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. “ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది. పీఓకేలోని మిగిలిన ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయడం మా లక్ష్యం. భారత్ సార్వభౌమాధికారంపై ఎవరైనా దాడికి ప్రయత్నిస్తే దానికి తగిన మూల్యం చెల్లించక తప్పదు” అని అన్నారు .

# “భారత్‌కి దాడి చేసే హక్కు ఉంది” - పాక్‌పై బ్రిటీష్ ఎంపీ ప్రీతి పటేల్ మద్దతు

పహల్గామ్ ఉగ్రవాద దాడికి భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ చర్యలను బ్రిటన్ పార్లమెంట్ సభ్యురాలు ప్రీతి పటేల్ బహిరంగంగా మద్దతు తెలిపారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి చేయడం న్యాయమైన చర్యేనని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ఆధారిత ఉగ్రవాద ముప్పు సుదీర్ఘకాలంగా భారత్‌తో పాటు పాశ్చాత్య దేశాలకు సైతం బెదిరింపుగా మారిందని అన్నారు.

పాక్‌ను వ్యతిరేకిస్తూ యూకేలో గంభీర చర్చ

బ్రిటిష్ పార్లమెంట్‌లో మాట్లాడిన ప్రీతి పటేల్, “ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన దాడి అమానవీయమైన చర్య. పర్యాటకులపై పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపి హత్య చేయడం పాశవికంగా ఉంది” అని ఆవేదన వ్యక్తం చేశారు. దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ఉగ్రవాదంపై భారత్‌కు పూర్తి మద్దతు: పటేల్

“భారతదేశం పహల్గామ్ దాడికి బాధ్యులైన ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడి చేయడం సహేతుకమైన చర్య. పాక్ ప్రేరిత ఉగ్రవాదం అంతర్జాతీయ శాంతికి పెనుముప్పు. భారత్‌కి తగిన విధంగా స్పందించే హక్కు ఉంది” అని ఆమె స్పష్టం చేశారు.

పాక్‌పై తీవ్రమైన విమర్శలు

పాక్ దేశాన్ని ఉగ్రవాదానికి ఆడుగడుగునా తోడ్పాటిచేసినదిగా అభివర్ణించిన ఆమె, “ఒసామా బిన్ లాడెన్‌ను దాచిన దేశంగా పాక్ చరిత్రకెక్కింది. భారత్‌పై ఉగ్రదాడుల్ని ప్రోత్సహిస్తున్నది ఇదే దేశం” అని తీవ్ర విమర్శలు గుప్పించారు.

యూకే భద్రతా సహకారం ప్రశ్నలోకి

పహల్గామ్ దాడి నేపథ్యంలో బ్రిటన్ ప్రభుత్వం భారతదేశానికి ఏ విధమైన భద్రతా సహకారం అందించిందో వెల్లడించాలని ఆమె యూకే పార్లమెంట్‌ను కోరారు. లష్కరే తోయిబా, ది రెసిస్టెన్స్ ఫ్రంట్, హమాస్ మధ్య ఉన్న సంబంధాలపై కూడా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు

# గగన్‌యాన్ వ్యోమగామిని వెనక్కి పిలిపించిన వాయుసేన

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ‘ఆపరేషన్ సిందూర్’ ప్రభావం వ్యోమగాములపై కూడా చూపుతుంది. ఈ ఉద్రిక్త పరిస్థితుల మధ్య, భారత్ తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ బృందంలోని సభ్యుడు గ్రూప్ కెప్టెన్ అజిత్ కృష్ణన్ ను వాయుసేన తిరిగి పిలిపించిందని ఆయన స్వయంగా వెల్లడించారు.

దిల్లీలో జరిగిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అజిత్ మాట్లాడుతూ, “ప్రస్తుత జాతీయ భద్రతా పరిస్థితుల నేపథ్యంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నుంచి తిరిగి పిలుపు వచ్చింది,” అని తెలిపారు. అజిత్ ప్రస్తుతం గగన్‌యాన్ శిక్షణలో భాగంగా భారత్‌లోనే ఉన్నారు.

గగన్‌యాన్ కోసం ఎంపికైన మరో ముగ్గురు %–% ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, శుభాంశు శుక్లాలు ఇందులో ఉన్నారు. వీరిలో నాయర్, శుభాంశు శుక్లాలు అమెరికాలో శిక్షణ పొందుతుండగా, అజిత్, అంగద్ భారత్‌లో శిక్షణలో పాల్గొంటున్నారు. గగన్‌యాన్ మిషన్‌ను 2027 నాటికి నిర్వహించనున్నారు.

అజిత్ కృష్ణన్ 2003లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేరి, 2900 గంటలకు పైగా యుద్ధ విమానాల నడిపిన అనుభవం ఉన్న ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్. భారత వ్యోమయాన రంగానికి ఇది ఒక గొప్ప ఆస్తిగా భావించబడుతుంది. ఇదిలా ఉండగా, మరో గగన్‌యాన్ వ్యోమగామి శుభాంశు శుక్లా మే 29న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (%×ూూ%) వెళ్లనున్నారు.

మరోవైపు, భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేస్తూ, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి 100 కిలోమీటర్ల లోతులోకి వెళ్లిన భారత సైన్యం ఉగ్రవాదంపై తీవ్ర ప్రతీకారం తీర్చుకుంది. ఉగ్రవాద నిర్మూలనకే లక్ష్యంగా సాగిన ఈ చర్యల్లో పాక్ సైనిక స్థావరాలు లేదా పౌర ప్రాంతాలపై దాడులు జరగలేదు, భారత్ బాధ్యతాయుతంగా వ్యవహరించిందని ప్రపంచం అభినందిస్తోంది.

# ఫామ్‌హౌస్‌లో జల్సాలు చేస్తూ.. ప్రభుత్వంపై విషప్రచారం : భట్టి విక్రమార్క

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో మెడికల్ కళాశాల భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ప్రసంగిస్తూ మాజీ ప్రభుత్వాన్ని పలువురు ప్రజాప్రతినిధుల మాదిరిగా కాకుండా, ప్రజల నిధులపై జల్సాలు చేసిన పాలనగా అభివర్ణించారు.

“పదేళ్లు పాలనలో ఉండి ఇప్పుడు ఓడిపోయిన కేసీఆర్, ఫామ్‌హౌస్‌లో నుంచి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారు,” అంటూ భట్టి విమర్శించారు. “తెలంగాణ కోసం పుట్టామని చెప్పుకుంటూ వేల కోట్లు దోచుకున్న పార్టీకి, ప్రజల అవసరాలు తెలుసా?” అని ఆయన నిలదీశారు.

వైద్యం, విద్యపై ప్రాధాన్యం

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, “సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం ఇక హైదరాబాద్‌కు పోవాల్సిన అవసరం లేదు. ఖమ్మంలోనే అత్యాధునిక వైద్యసదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాం,” అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 8 కొత్త మెడికల్ కళాశాలలకు భవనాలు నిర్మిస్తున్నదని, పేదల కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. “ఇది దొరల పాలన కాదు. ఇది ప్రజల ప్రభుత్వం,” అని ఆయన స్పష్టం చేశారు.

వైద్య రంగంలో కీలక చర్యలు

“మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ పరిధిని 10 లక్షల రూపాయల వరకు పెంచాం. కేసీఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ నిర్వీర్యమైంది. ఇప్పటివరకు 306 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం,” అని వివరించారు.

ఇల్లు, ఉపాధి, విద్యుత్, రుణమాఫీ

భట్టి విక్రమార్క మాట్లాడుతూ, “ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నాం. ఇప్పటివరకు రూ. 22,500 కోట్లతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఒక్కదఫా రూ. 22,000 కోట్లతో రైతుల రుణాలు మాఫీ చేశాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సరఫరా, గిరిజన రైతులకు పంపుసెట్లు వంటి పథకాలు కొనసాగుతున్నాయి,” అని వివరించారు.

కేసీఆర్ పాలనపై ఘాటు విమర్శలు

“మీయ హయాంలో ఒక్క ఉద్యోగం ఇచ్చారా? ఒక్కసారి జీతాలను మొదటి తేదీన ఇచ్చారా? మేమైతే 9,000 కోట్లతో ఉపాధి కల్పించాం. జీతాలు మాసం తొలి తేదీనే చెల్లిస్తున్నాం,” అంటూ భట్టి పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా వృథా ఖర్చులు పెట్టారంటూ మాజీ ప్రభుత్వాన్ని ఆయన దుయ్యబట్టారు.

“మేము అప్పుల భారం తీరుస్తూ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తున్నాం. కేసీఆర్ లాగా తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించాలనుకోవద్దు,” అని భట్టి హెచ్చరించారు.

# మహిళలకు శుభవార్త: ఆధార్ లేకున్నా ఉచిత బస్సు ప్రయాణానికి అవకాశం



తెలంగాణలో మహిళల ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ‘మహాలక్ష్మి పథకం’ విజయవంతంగా అమలవుతోంది. రాష్ట్రంలోని అన్ని మహిళలకు TGSRTC బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ఈ పథకం అనేక కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇంతకుముందు ఈ ఉచిత ప్రయాణ సదుపాయం పొందడానికి మహిళలు తప్పనిసరిగా ఆధార్ కార్డు చూపించాల్సిన అవసరం ఉండేది. అయితే, తాజాగా ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ కీలక ప్రకటన చేశారు. ఉచిత ప్రయాణానికి గుర్తింపుగా ఆధార్ తప్పనిసరి కాదు అని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు పత్రాలను కూడా చూపించవచ్చని పేర్కొన్నారు.

ఒక నెటిజన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా సజ్జనార్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన తెలిపిన ప్రకారం, మహిళలు తమ గుర్తింపు కార్డును కండక్టర్‌కు చూపించి ‘జీరో టికెట్’ తీసుకుంటే చాలని తెలిపారు. కానీ, వారు తప్పనిసరిగా తెలంగాణ రాష్ట్రానికి చెందినవారై ఉండాలని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.

ఆర్టీసీ సేవలను ఆధునికీకరించడంలో కీలక పాత్ర పోషిస్తున్న సజ్జనార్ నాయకత్వంలో సంస్థ ప్రయాణికుల అభిరుచులకు అనుగుణంగా అనేక మార్పులను అమలు చేస్తోంది. ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్రంలోని అనేక మహిళలకు ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, వారి స్వేచ్ఛా రవాణా హక్కును బలపరిచింది.

ఇదే విధంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా మహిళల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఆధార్ కార్డు లేని మహిళలకూ ఈ ప్రయోజనం అందుబాటులోకి రావడం రాష్ట్రంలో అనేక మహిళలకు ఊరట కలిగించిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

తెలంగాణ మహిళల ప్రయాణ హక్కు మరింత బలపడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం, వారి సాధికారతను మరింత ముందుకు తీసుకెళ్తుందన్నది విశ్వాసంగా మారుతోంది.

# కొనుగోలు కేంద్రాలలో నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

లక్షెట్టిపేట,08 మే (క్రాంతి న్యూస్ ): ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అదేశించారు. గురువారం మండలంలోని ఇటిక్యాల, కొత్తూరు, నెల్కివెంకటాపూర్, మోదెల, చందారం, దౌడెపల్లి, పాతకొమ్ముగూడెం, కొత్తకొమ్ముగూడెం, గంపలపల్లి, తిమ్మాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ...... ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 అదనపు బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ సౌకర్యాలు కల్పించడంతో పాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను సమకూర్చాలని అదేశించారు. రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలి. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు రశీదు జారీ చేయాలని, రైతులు, ధాన్యం వివరాలను ట్యాబ్లలో నమోదు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ఎ గ్రేడ్ సాధారణ రకాలను గుర్తించాలి. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలి. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవల కోసం ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. ఈ క్రమంలో పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# 'మా దేశాన్ని మీరే కాపాడాలి' - పాకిస్థాన్ ఎంపీ ఆవేదన



క్రాంతి న్యూస్ : పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన భారత్.. పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ పరిణామాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న దాయాది దేశం.. భారత్‌పై దాడులకు విఫలయత్నం చేస్తోంది. పాక్ దాడులను భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. గగనతల రక్షణ వ్యవస్థలనూ ధ్వంసం చేశాయి. ఈ పరిణామాల నడుమ పాక్ పార్లమెంటులో ఓ సభ్యుడు (విశ్రాంత సైనికాధికారి) చేసిన వ్యాఖ్యల వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. తమ దేశాన్ని కాపాడాలంటూ దేవుడిని వేడుకుంటున్నట్లు అందులో కనిపిస్తోంది.

"మన దేశం బలహీనంగా ఉంది. అందుకే ఈ దేశాన్ని కాపాడాలంటూ మనమంతా ఆ దేవుడిని ప్రార్థిద్దాం" అంటూ ఎంపీ, విశ్రాంత సైనికాధికారి మేజర్ తాహిర్ ఇక్బాల్ పార్లమెంటు వేదికగా విజ్ఞప్తి చేశారు. "మేం నిస్సహాయ స్థితిలో ఉన్నాం. నీ దయ ఉంటే మేం విజయం సాధిస్తాం. ఈ దేశాన్ని రక్షించు. శత్రువును ఓడించే బలాన్ని ఇవ్వు" అంటూ ప్రార్థించారు. ఈ వీడియో కాస్త సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్ నుంచి వరుస పరాభవాలు ఎదురవుతున్న వేళ పాకిస్థాన్‌లో నెలకొన్న తాజా పరిస్థితులను ఈ వీడియో చాటుతోందని పలువురు నెటిజన్లు పేర్కొన్నారు.

# జీవితాన్ని కోల్పోయాం.. ఓదార్పు కలిగించిన చర్య

**ఆపరేషన్ సిందూర్‌పై పహల్గాం మృతుడి భార్య స్పందన:**



క్రాంతి న్యూస్ : పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైన్యం చర్యలు చేపట్టింది. ఈ చర్యలపై పహల్గాం దాడిలో మరణించిన కేరళకు చెందిన మధుసూదన్ రావు భార్య కామాక్షి ప్రసన్న తాజాగా స్పందించారు. దాయాది దేశం పాకిస్థాన్‌పై కేంద్రం ఈ ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టడాన్ని ఆమె స్వాగతించారు. ఈ చర్య బాధిత కుటుంబాలకు కొంత సాంత్వన కలిగిస్తుందన్నారు. అయితే పహల్గాం ఉగ్రదాడిలో తాము భర్తలను కోల్పోయామని ప్రజలంతా భావిస్తున్నారని.. కానీ తాము జీవితాలనే కోల్పోయామని ఈ సందర్భంగా కామాక్షి కన్నీటి పర్యంతమయ్యారు. పహల్గాం దాడిలో 26 మంది మరణించడంతో.. దేశంలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని ఆమె పేర్కొన్నారు.

ఏప్రిల్ 22వ తేదీ జమ్మూకాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ దాడిలో 26 మంది మరణించారు. ఈ దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ విచారణ చేపట్టింది. ఈ విచారణలో భాగంగా బాధిత కుటుంబాలను కలిసి.. పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగింది, ఉగ్రవాదులు కాల్పులు జరిపే ముందు ఏం చేశారు.. ఎలా వ్యవహరించారు.. ఏమని ప్రశ్నించారంటూ ఎన్ఐఏ బృందాలు వారికి ప్రశ్నలు సంధించారు. అలా దాదాపు అన్ని బాధిత కుటుంబాలను ఈ బృందాలు ప్రశ్నించి సమాచారం తెలుసుకున్నాయి.

మరోవైపు ఈ దాడితో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కి సంబంధాలున్నాయనే సాక్ష్యాలను భారత్ సంపాదించింది. దీంతో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భీకర దాడులను భారత సైన్యం చేపట్టింది. ఈ చర్యకు ఆపరేషన్ సిందూర్ అనే పేరును కేంద్రం పెట్టింది. ఈ ఆపరేషన్ సిందూర్‌పై కామాక్షి ప్రసన్నపై విధంగా స్పందించారు.

ఇంకోవైపు ఈ ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన కల్నల్ సోఫియా ఖురేషికి అన్ని వర్గాల నుంచి ప్రశంసలు అందుతోన్నాయి. ఆమె కుటుంబ సభ్యులు సైతం సోఫియా పాత్రను అభినందిస్తున్నారు.

# ప్రతి జిల్లాకు మొబైల్ క్యాన్సర్ సెంటర్లు.. రాష్ట్రంలో 80 ట్రామా సెంటర్లు

**: మంత్రి దామోదర రాజనర్సింహ**



ఖమ్మం , 08 మే (క్రాంతి న్యూస్ ):ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో మెడికల్ కాలేజీ భూమిపూజలో పాల్గొన్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కీలక వ్యాఖ్యలు చేశారు. సుమారు 6 నెలల నుంచి ఖమ్మం ఎప్పుడొస్తారని వెంటపడి భూమిపూజ చేయించుకున్నారని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో విద్యాపరంగా మెడికల్ కాలేజీ చాలా ముఖ్యమని.. ఎంత అవసరమో అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఇస్తామని అన్నారు. వైద్యం కోసం హైదరాబాద్ వరకు రాకుండా ఇక్కడే ఉండాలని మెడికల్ కాలేజీ కడుతున్నామని అన్నారు. ప్రతి జిల్లాలో మొబైల్ క్యాన్సర్ సెంటర్స్, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 35 కిలోమీటర్లకు ఒక ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తామని.. త్వరలో 80 ట్రామా సెంటర్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు మంత్రి రాజనర్సింహ.

వరంగల్ జిల్లాలో ఉచిత కాన్సర్ టెస్ట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. డయాలసిస్ పేషెంట్ల కోసం సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఆదివాసి మండలానికి రెండు అంబులెన్స్ లు ఇచ్చామని.. వందనం,కోడుమూరు ప్రాంతాల్లో నర్సింగ్ కలాశాల ఇవ్వబోతున్నామని అన్నారు. ఖమ్మం,వరంగల్,కరీంనగర్ లలో C సెక్షన్ ఆపరేషన్ లు బాగా జరుగుతున్నాయని, అవి తగ్గాలని అన్నారు.

ప్రజలు వైద్యుణ్ణి దేవుడిగా నమ్ముతారని.. ఆ నమ్మకాన్ని వమ్ము చేయొద్దని అన్నారు. త్వరలో ఏర్పాటు చేయబోయే ఒక్కో ట్రామా సెంటర్ కు 5 కోట్లు ఖర్చు పెట్టబోతున్నామని తెలిపారు. ఇప్పటిదాకా 8 వేల పోస్టులు భర్తీ చేసామని..త్వరలో మళ్లీ భర్తీ చేయబోతున్నామని అన్నారు రాజనర్సింహ. రాబోయే నోటిఫికేషన్లలో వర్గీకరణ ఇంప్లిమెంటేషన్ ఉంటుందని.. వర్గీకరణ వల్ల ఎవరికీ నష్టం లేదని అన్నారు. ప్రజా అవసరాలను బట్టి వసతులు ఏర్పాటు చేస్తామని అన్నారు మంత్రి రాజనర్సింహ.

# అఖిలపక్ష భేటీ.. ఆపరేషన్ సిందూర్‌పై ఒవైసీ కీలక వ్యాఖ్యలు..



క్రాంతి న్యూస్ : కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష సమావేశం ముగిసింది.. ఈ సమావేశానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ.. ఇతర విపక్ష నేతలు హాజరయ్యారు.. గంటన్నరపాటు సాగిన అఖిలపక్ష భేటీలో.. ఆపరేషన్ సిందూర్, సరిహద్దు భద్రతా వివరాలను వెల్లడించారు రాజ్‌నాథ్.. ఇక, ఈ సమావేశం ముగిసిన తర్వాత కీలక వ్యాఖ్యలు చేశారు అసదుద్దీన్ ఒవైసీ.. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న మన సాయుధ దళాలను మరియు ప్రభుత్వాన్ని నేను అభినందించాను. రెసిస్టెన్స్ ఫ్రంట్ కు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త ప్రచారాన్ని నిర్వహించాలని కూడా నేను సూచించాను అన్నారు.. TRFని ఉగ్రవాద సంస్థగా పేర్కొనమని భారత ప్రభుత్వం.. యూఎస్‌ఏని కోరాలని కూడా నేను సూచించాను. FATFలో పాకిస్తాన్‌ను గ్రే-లిస్ట్ చేయడానికి కూడా మనం ప్రయత్నాలు చేయాలని స్పష్టం చేశారు..

కాశ్మీర్‌లో పాకిస్తాన్‌ను ఎదుర్కోవడానికి.. మరోవైపు కాశ్మీరీలను దత్తత తీసుకోవడానికి భారత ప్రభుత్వానికి ఒక సువర్ణావకాశం ఉంది అన్నారు ఒవైసీ.. పూంచ్‌లో ప్రాణాలు కోల్పోయిన వారిని ఉగ్రవాద బాధితులుగా ప్రకటించాలన్న ఆయన.. పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘనల కారణంగా వారు ప్రతిదీ కోల్పోయినందున ప్రభుత్వం వారికి పరిహారం చెల్లించి ఇళ్లు ఇవ్వాలని కోరారు.. ఆపరేషన్ సిందూర్ లో భవల్పూర్ మరియు మురిడ్కే- రెండు ప్రసిద్ధ ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి.. నాకు తెలిసిన ఇది అతిపెద్ద విజయంగా పేర్కొన్నారు.. ఇక, అనేక అంతర్జాతీయ మీడియా సంస్థలు బటిండాలో రాఫెల్ కూలిపోయిందని నివేదించాయి.. భారత వైమానిక దళం దానిని తిరస్కరించాలి.. ఎందుకంటే ఇది మన సాయుధ దళాల నైతికతను దెబ్బతీయకూడదని అభిప్రాయపడ్డారు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ


# మహిళల రక్షణ కొరకు ఏర్పడిందే షీ టీం




**మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు షీ టీం ఎస్ ఐ రమాదేవి**

భద్రాద్రి కొత్తగూడెం , 08 మే (క్రాంతి న్యూస్ ): కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐ పి ఏస్ ఆదేశాల మేరకు మహిళలపై జరిగే నేరాలపై గురువారం జీవి మాల్ లో పనిచేస్తున్న మహిళలకు అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్ పాత్రని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమలో షీ టీం ఎస్ ఐ రమాదేవి మాట్లాడుతూ మహిళల రక్షణ కొరకు షీ టీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా మహిళలపై ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫాలోయింగ్, కామెంట్ చేయడం, తప్పుడు కాల్స్, తప్పుడు మెసేజ్‌లు, తప్పుగా ప్రవర్తించడం చేసినా, వాట్సాప్,ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, వంటి సామజిక మధ్యమాలలో గాని ఇంకేవిదంగా ఇబ్బంది పెట్టినా అలా చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు న్యాయం జరిగెలా చూస్తూ మరియు మహిళలని ఎవరైనా ఏ విదంగాఅయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడును అని తెలిపారు, మహిళలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ నెంబర్ 8712682131కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ ఐ రమాదేవి, జి వి మాల్ సూపర్ వైజర్ రమేష్,హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, కానిస్టేబుల్ రాంబాబు హోంగార్డ్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పునర్విభజన చట్టంలో అమరావతి పేరు.. ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం



అమరావతి , 08 మే (క్రాంతి న్యూస్ ):పునర్విభజన చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ కి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది. తీరప్రాంత భద్రత, రక్షణ రంగ పరిశ్రమల వద్ద జాగ్రత్తలు వంటి అంశాలపై సమీక్ష నిర్వహించింది.

ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన త్రివిధ దళాలకు క్యాబినెట్ అభినందనలు తెలిపింది. ఆపరేషన్ సిందూర్ అనే పేరు బాగుందని, దేశ ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించేలా ఈ పేరు ఉందని క్యాబినెట్ అభిప్రాయపడింది. ఇదే తరహాలో రాష్ట్రంలోని పలు సంక్షేమ పథకాలకు మంచి పేర్లు పెట్టేలా దృష్టిపెట్టాలని నిర్ణయించింది. దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణానికి సంబంధించి సుదీర్ఘంగా చర్చించారు. విశాఖ, మచిలీపట్నం, నాగాయలంకలలో వంటి ప్రదేశాల్లో భద్రత, కార్యాచరణపై మంత్రులతో సీఎం సుదీర్ఘంగా చర్చించారు. తీర ప్రాంతాల్లో భద్రతకు సంబంధించి జాగ్రత్తగా ఉండాలని మంత్రులకు సీఎం సూచించారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఆర్థిక సాయం పెంపు, రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి మెగా ఈవెంట్స్ నిర్వహించే ప్రతిపాదనకు అంగీకారం తెలిపింది. మున్సిపల్ శాఖ 281 పనులను హైబ్రిడ్ యాన్యూటీ విధానంలో చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. వైకాపా హయాంలో ఆమోదించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న 3 చట్టసవరణ బిల్లులను వెనక్కి తీసుకోవాని క్యాబినెట్‌లో నిర్ణయించారు.

## మంత్రి లోకేష్ కృషితో ఏపీకి మరో భారీ పెట్టుబడి



చిత్తూరు , 08 మే (క్రాంతి న్యూస్ ):ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ గురువారం పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించే పనిలో లోకేష్ బిజీగా ఉన్నారు. లోకేష్ అవిశ్రాంత కృషితో రాష్ట్రానికి మరో మెగా పెట్టుబడి వచ్చింది. సత్యవేడు నియోజక వర్గం శ్రీ సిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఏర్పాటుకు మే8 న భూమి పూజ చేశారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. ఏపీ ఆర్థిక చరిత్రలో ఎల్జీ సంస్థ ఏర్పాటు చరిత్రలలో నిలిచిపోయే అంశమని తెలిపారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ ఏర్పడనుందని అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాలుగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

కాగా.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో ఇవాళ కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. శుక్రవారం సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఇవాళ కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు. విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ భేటీకి మరో మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఈ మేరకు మంత్రులు ముందస్తు అనుమతి పొందారు.

## డిగ్రీ, 7వ తరగతి అర్హతతో.. హైకోర్టులో 1620 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల!



అమరావతి ,08 మే (క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు.. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్, స్టెనోగ్రాఫర్, టైపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఎగ్జామినర్, కాపీయిస్ట్, డ్రైవర్, రికార్డు అసిస్టెంట్, ప్రాసెస్ సర్వర్, ఆఫీస్ సబార్డినేట్ వంటి తదితర ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 1620 పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో మే 13వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు. ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు..

ఖాళీల వారీగా పోస్టుల వివరాలు..

స్టెనోగ్రాఫర్ గ్రేడ్–3 పోస్టులు: 80
జూనియర్ అసిస్టెంట్ పోస్టులు: 230
టైపిస్ట్ పోస్టులు: 162
ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు: 56
ఎగ్జామినర్ పోస్టులు: 32
కాపీయిస్ట్ పోస్టులు: 193
డ్రైవర్(లైట్ వెహికిల్) పోస్టులు: 28
రికార్డ్ అసిస్టెంట్ పోస్టులు: 24
ప్రాసెస్ సర్వర్ పోస్టులు: 164
ఆఫీస్ సబార్డినేట్ పోస్టులు: 651

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, ఇంటర్, టెన్త్, 7వ తరగతిలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 2025 జులై 1వ తేదీ నాటికి 18 నుంచి 42 ఏళ్లకు మించకుండా ఉండాలి. ఈ అర్హతలున్నవారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులకు చివరి తేదీ జూన్ 2, 2025. దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.800, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.400 చొప్పున చెల్లించవచ్చు. రాత పరీక్ష ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

ఎంపికైన వారికి నెలకు స్టెనోగ్రాఫర్ పోస్టుకు రూ.34,580 నుంచి రూ.1,07,210 వరకు, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులకు నెలకు రూ.25,200 నుంచి రూ.80,910 వరకు, ఆఫీస్ సబార్డినేట్ పోస్టుకు రూ.20,000 నుంచి రూ.61,960 వరకు, మిగతా పోస్టులకు రూ.23,380 నుంచి రూ.76,730 వరకు జీతంగా చెల్లిస్తారు.

## ఏపీ ప్రభుత్వానికి సలహాదారుగా తెలంగాణ కేడర్ రిటైర్డ్ అధికారి



అమరావతి , 08 మే (క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో సలహాదారుడ్ని నియమించింది. రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి అశోక్ కుమార్ జైన్‌ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ సీఎస్ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అశోక్‌కుమార్ జైన్ రెండేళ్లపాటు ఈ పోస్టులో కొనసాగుతారు. ఆయన ఢిల్లీలోని ఏపీ భవన్ నుంచి విధులు నిర్వర్తిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అశోక్‌కుమార్ జైన్.. ఆర్థిక శాఖ, నీతి ఆయోగ్, జల్‌శక్తి, అటవీ, పర్యావరణం, ఇతర ఆర్థిక సంస్థలు, రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ వంటి కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాలు రూపొందించే జాతీయ ప్రాధాన్య ప్రాజెక్టులతో రాష్ట్ర విధానాల్ని అనుసంధానించడంలో సహకరిస్తారు' అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయం లభించేలా సమన్వయానికి కృషి చేస్తారని.. ఆయనకు ప్రభుత్వం నెలకు రూ.2.50 లక్షల వేతనం చెల్లిస్తుందని ఉత్తర్వుల్లో తెలిపారు. అశోక్‌కుమార్ జైన్ 1983 ఐఎస్ఎఫ్ అధికారి.. తెలంగాణ కేడర్‌లో పనిచేశారు. నీతి ఆయోగ్‌కు సలహాదారుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు ఏపీ ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులయ్యారు. కూటమి ప్రభుత్వం మరికొందర్ని కూడా ప్రభుత్వ సలహాదారులుగా నియమించింది. వీరిలో చాగంటి కోటేశ్వరరావు కూడా ఉన్నారు.

ఏఐ ఛాంపియన్ ప్రోగ్రాం.. అధికారలకు శిక్షణ

'ప్రభుత్వ పాలనలో కృత్రిమ మేధ(ఏఐ) వినియోగంపై ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు/ముఖ్య కార్యదర్శులు/కార్యదర్శులు, వివిధ శాఖల విభాగాధిపతులకు రెండు విడతల్లో 'ఏఐ ఛాంపియన్ ప్రోగ్రాం' కింద శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 'మొదటి దశ శిక్షణ ఈ నెల 12వ తేదీ నుంచి నాలుగు రోజులు, రెండో విడత శిక్షణ 19 నుంచి నాలుగు రోజులు ఉంటుందని పేర్కొంది. పాలనలో ఏఐ వినియోగం, జెనరేటివ్ ఏఐ, సంబంధిత రంగంలో తలెత్తే సమస్యలు, ప్రభుత్వ కార్యాలయాల్లో వినియోగించే కామన్ అప్లికేషన్ 'లార్జ్ డేటా సెట్స్' నిర్వహణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.మొదటి దశలో: పోలీసు, రెవెన్యూ, పౌర సరఫరాలు, పంచాయతీరాజ్, ఫైనాన్స్, గ్రామ/వార్డు సచివాలయాలు, పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, ప్లానింగ్ ట్రాన్స్‌పోర్టు శాఖలు. రెండో విడత: జీఏడీ, నైపుణ్య శిక్షణ, న్యాయ, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, గనులు, ఐటీ, హెచ్ఆర్‌డి శాఖలు' అందిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏపీలోని ఈ 19 రోడ్లు రూ.72 కోట్లతో విస్తరణ.. ఆ జిల్లాకు మహర్దశ



చిత్తూరు, 08 మే (క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తోంది. కొన్ని రోడ్లను పీపీపీ (ప్రభుత్వం ప్రైవేట్ భాగస్వామ్యం) విధానంలో చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లాలో కూడా రోడ్ల కోసం భారీగా నిధుల్ని కేటాయించారు. మొత్తం 221 కి.మీ మేర రోడ్ల అభివృద్ధికి రూ.72 కోట్లు కేటాయించింది. ఇందులో కుప్పం నియోజకవర్గానికే రూ.54 కోట్లు కేటాయించడం విశేషం. కొన్ని రోడ్లు తమిళనాడు, కర్ణాటకను కనెక్ట్ చేస్తున్నాయి.

చిత్తూరు జిల్లాలో R&B శాఖ పరిధిలోని 32 రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రూ.72 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులను నాబార్డు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి నిధుల ద్వారా సమకూరుస్తున్నారు. గతంలో గుంతలు పూడ్చినా ఫలితం లేని రోడ్లను ఇప్పుడు పూర్తిగా బాగు చేయనున్నారు. దీనికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. ప్రభుత్వం పల్లెల్లో రోడ్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగానే రోడ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించింది.

చిత్తూరు జిల్లాలో కొన్ని ముఖ్యమైన రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి.

1)చిత్తూరు–పుత్తూరు రోడ్డు నుంచి కమ్మకండ్రిగకు 10.40 కి.మీ. రోడ్డుకు రూ.2 కోట్లు.

2) నగరి నుంచి వెంగన్నకండ్రిగ 7.60 కి.మీ. రోడ్డుకు రూ.2 కోట్లు.

3) అడవిబుదుగూరు క్రాస్ నుంచి తమిళనాడు సరిహద్దు వరకు 4.73 కి.మీ. రోడ్డుకు రూ.1.20 కోట్లు.

4) కుప్పం–సంగనపల్లె రోడ్డు 3 కి.మీ. రోడ్డుకు రూ.70 లక్షలు.

5) రామకుప్పం–విజిలాపురం రోడ్డు 9.86 కి.మీ. రోడ్డుకు రూ.3.85 కోట్లు కేటాయించారు. ఈ రోడ్డు అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉంది.

6) కుప్పం–మల్లానూరు రోడ్డు 14 కి.మీకు రూ.6.05 కోట్లు.

7) కుప్పం–పలమనేరు రోడ్డు 9 కి.మీకు రూ.4.05 కోట్లు.

8) కుప్పం–చిగురుగుంట రోడ్డు 12.70 కి.మీకు రూ.2.65 కోట్లు.

9) రామకుప్పం–వి.కోట–పేర్నంబట్టు రోడ్డు 9 కి.మీలకు రూ.1.90 కోట్లు.

10) సీకేటీ రోడ్డు–పాకాల–దామలచెరువు 9.30 కి.మీకు రూ.2.20 కోట్లు. ఈ రోడ్లతో పాటు మరికొన్ని కూడా ఉన్నాయి.

కుప్పం నియోజకవర్గంలో మరికొన్ని రోడ్లకు కూడా నిధులు కేటాయించారు. కుప్పం–మల్లానూరు రోడ్డుకు రూ.6.05 కోట్లు, కుప్పం–గుడుపల్లె రోడ్డుకు రూ.6.02 కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు బాగుపడతాయని.. ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందంటున్నారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెబుతున్నారు అధికారులు. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం రోడ్లకు భారీగా నిధులు కేటాయిస్తోంది

## ఆ విషయం పై తెలంగాణ దృష్టి పెట్టాలి'.. పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాజాగా కీలక ప్రకటన చేశారు. మయన్మార్‌లో అంతర్యుద్ధం కారణంగా భారత్ లోకి ప్రవేశించి వేర్వేరు నగరాల్లో రోహింగ్యాలు తలదాచుకుంటున్నారు అని పవన్ కళ్యాణ్ తెలిపారు. వారి వల్ల స్థానికుల ఉపాధి దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని రోహింగ్యాల విషయంలో తెలంగాణ ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రధానంగా ఈ విషయం పై దృష్టి పెట్టాలి అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

ఇదిలా ఉంటే.. ఇటీవల జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో ఉగ్రదాడికి 26 మంది అమాయకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఉగ్రవాదుల దాడిలో ఏపీ వాసులు కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్ పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ పై బుధవారం హైదరాబాద్ లోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పహల్గాం దుర్ఘటనలో ఏపీకి చెందిన ఇద్దరు చనిపోయారని తెలిపారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి సమాధానం చెప్పిందన్నారు. ఇది గర్వించదగ్గ విషయం ఈ సమయంలో పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి అంతా మద్దతుగా నిలవాలని పవన్ కళ్యాణ్ సూచించారు.

# దాయాది దేశానికి బుద్ధి చెప్పిన భారత.. త్రివిధ దళాలకు శుభాకాంక్షలు




## : మంత్రి పొన్నం

హుస్నాబాద్ ,08 మే (క్రాంతి న్యూస్ ):కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న పాకిస్తాన్ కు తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం సరైన విధంగా వ్యవహరించి వారి స్థావరాలను నేలమట్టం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన త్రివిధ దళాలకు శుభాకాంక్షలు అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం తన యొక్క జన్మదినం సందర్భంగా పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని దర్శించుకుని ఎల్లమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ తర్వాత కూడా పాకిస్తాన్ పశ్చాత్తాప పడకుండా కవ్వింపు చర్యలకు పాల్పడడం మంచిది కాదన్నారు. రాజకీయాలకు తావు లేకుండా భారత దేశ సరిహద్దు అంతర్గత భద్రతకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ భారత ప్రభుత్వ చర్యలకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అందుబాటులో ఉండి అన్ని చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా సున్నితమైన అంశాలను సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి గా హైదరాబాద్ కు సంబంధించి పోలీస్, రెవెన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అనుమానాస్పద అంశాలు ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని, సైనికులు ఉండే కంటోన్మెంట్ ఏరియాలు ఉన్నాయి కాబట్టి వారికి అండగా ఉండి సహకరించాలని కోరారు. దేవుడి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి భగవంతుడు శక్తిని ఇవ్వాలని వేడుకున్నట్లు తెలిపారు.

# ఎల్‌జీకి స్వాగతం.. సీఎం చంద్రబాబు ట్వీట్



అమరావతి, 08 మే (క్రాంతి న్యూస్ ): ఏపీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం ప్రకటించారు. ఎల్‌జీకి ఆంధ్రప్రదేశ్ ఆహ్వానం పలుకుతోందంటూ ట్వీట్ చేశారు. శ్రీసిటీలో రూ.5,800కోట్లకు పైగా పెట్టుబడులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500పైగా ఉద్యోగాలతో ఈ సంస్థ ఏపీని ప్రపంచ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక కమిటీ కింద ఈ సంస్థ 100శాతం ప్రోత్సాహకాలు పొందిందని సీఎం తెలిపారు. ఇది మన రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధికి ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయానికి నాంది పలికిందని పేర్కొంటూ శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేసిన అనంతరం దిగిన ఫొటోను సీఎం షేర్ చేశారు.

# మిస్ వరల్డ్ పోటీలు.. హైదరాబాద్‌లో భారీ భద్రత



హైదరాబాద్ , 08 మే (క్రాంతి న్యూస్ ): మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. ఈ పోటీలు హైదరాబాద్‌లో జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో వందకు పైగా దేశాల నుంచి అతిథులు, ప్రపంచ మోడల్స్, పలు పరిశ్రమలకు చెందిన సినీనటలు కూడా భాగ్యనగరానికి రానున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా సైబరాబాద్ జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ హైదరాబాద్‌లో అతిథుల భద్రతకు సంబంధించి పలు కీలక విషయాలను వెల్లడించారు .మిస్ వరల్డ్ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సైబరాబాద్ జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ తెలిపారు. ఈనెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఈవెంట్ కొనసాగుతుందని అన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటికే 80శాతానికి పైగా అతిథులు, పోటీదారులు హైదరాబాద్ చేరుకున్నారని సైబరాబాద్ జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ వెల్లడించారు.

వారికి కేటాయించిన హోటల్స్ వద్ద కూడా భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నామని సైబరాబాద్ జాయింట్ సీపీ గజారావ్ భూపాల్ చెప్పారు. అతిథులు స్టే చేసే పరిసరాలను రెడ్ జోన్, గ్రీన్ జోన్‌గా పెట్టామని చెప్పారు. అనుమతి లేకుండా ఎవరికి లోపలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో చాలా ప్రదేశాలను అతిథులు సందర్శిస్తారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల కోసం ఎలాంటి ట్రాఫిక్ డైవర్షన్‌లు ఉండవని అన్నారు. సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని తీసుకెళ్తామని చెప్పారు. సీఎం , గవర్నర్, మంత్రులు, వీవీఐపీ, వీఐపీలకు ప్రోటోకాల్ ఉంటుందని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి కూడా ఫోర్స్‌ను తెప్పించామని అన్నారు. 31వ తేదీన మిస్ వరల్డ్ ఫైనల్ ఉండబోతుందని.. దానికి అనుగుణంగా భద్రత పరమైన చర్యలు తీసుకుంటున్నామని సీపీ గజారావ్ భూపాల్ పేర్కొన్నారు.

# పాతబస్తీలో హైడ్రా కూల్చివేతలు..




హైదరాబాద్ ,08 మే (క్రాంతి న్యూస్ ): తెలంగాణలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపింది. ఈ మేరకు హైడ్రా అనే ఒక వ్యవస్థను ఏర్పాటు చేసింది. నగరంలోని చెరువులను ఆక్రమించి కట్టిన కట్టడాలను, అక్రమ ఆస్తులను ధ్వంసం చేసి పేదవాడికి సరైన న్యాయం కల్పించేలానేది దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ క్రమంలో చెరువులను ఆక్రమించి నిర్మించిన ఎంతో మంది బడా బాబులకు చెందిన బిల్డింగ్‌లను హైడ్రా నేలమట్టం చేసింది. హైడ్రా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ చర్యలపై కొందరు ప్రశంసలు కురిపిస్తున్నా.. మరోవైపు విమర్శలు కూడా వస్తున్నాయి. ఇదే క్రమంలో తాజాగా చాంద్రాయణగుట్టలో హైడ్రా కూల్చివేతల వల్ల పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి.

హైదరాబాద్ నగరం పాతబస్తీ చాంద్రాయణగుట్టలోని అక్బర్‌నగర్ ప్రాంతంలో నగర పాలక అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు. ఇది కాస్తా స్థానికంగా ఉద్రిక్తతకు దారితీసింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ, అనధికారంగా నిర్మించబడిన షాపులను హైడ్రా నేతృత్వంలో అధికారులు కూల్చివేశారు. ఈ క్రమంలో హైడ్రా చర్యలను ప్రతిఘటిస్తూ స్థానికులు జేసీబీకి ఎదురు నిలిచారు. తమ స్థలాల్లో నిర్మించుకున్న కట్టడాలను కూల్చవద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇది కాస్తా ముదిరి పోలీసులు, స్థానికులకు మధ్య తోపులాటకు దారి తీసింది. నిబంధనల ప్రకారం అవన్నీ అక్రమ ఆస్తులనీ, ప్రభుత్వ ఆదేశాల మేరకు కూల్చివేతలు తప్పవని పోలీసులు వివరిస్తున్నా పట్టించుకోలేదు. ఇప్పుడు హైడ్రా పేరుతో తమ ఆస్తులను ధ్వంసం చేస్తే, ప్రభుత్వమే తమకు ఏదైనా మార్గం చూపించాలని నిరసన వ్యక్తం చేశారు.

ఇదిలా ఉండగా.. హైడ్రా కూల్చివేతల చర్యలకు వ్యతిరేకంగా %ూ×వీ×వీ% పార్టీకి చెందిన కార్పొరేటర్లు.. హైడ్రా, మున్సిపల్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పాతబస్తీ ప్రజలకు ఇలాంటి ప్రభుత్వ చర్యలపై ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా కూల్చివేతలు చేపట్టడం అన్యాయమన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి ఇకనైనా హైడ్రా చర్యలపై ఒక నియంత్రణ తీసుకురావాలని కోరుతున్నారు.

# 'ఆపరేషన్ సిందూర్'పై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు




హైదరాబాద్, 08 మే (క్రాంతి న్యూస్ ):పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై దుష్ప్రచారం చేసే వారికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరించింది. ఆపరేషన్ సిందూర్‌పై నకిలీ వార్తలు, తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసినా.. పోస్టులు పెట్టినా చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. సోషల్ మీడియాను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. అలాంటి సందేశాలు షేర్ చేసిన వారి వివరాలను 8712672222 నంబర్ వాట్సప్ ద్వారా పంపించవచ్చని సూచించింది.

# మే 10న రేగొండ మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన

## : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



రేగొండ , 08 మే (క్రాంతి న్యూస్ ):మండలంలో ఈ నెల10న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. బుధవారం రేగొండ మండల కేంద్రంతో పాటు, భాగిర్థిపేట రెవెన్యూ సదస్సులో సత్యనారాయణరావు పాల్గొని భూ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌తో భూములను మాయం చేసిందన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్‌అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి రద్దు చేసి భూభారతితో అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పిస్తున్నట్లుగా తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ కిష్టయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సయ్య, నాయకులు భిక్షపతి, సాంబయ్య, షబ్బీర్, భిక్షపతి పాల్గొన్నారు.

# ఆయన ప్రజల గుండెల్లో ఎప్పటికీ బతికే ఉంటారు.. రాజిరెడ్డి మృతికి కేటీఆర్ సంతాపం



హైదరాబాద్ , 08 మే (క్రాంతి న్యూస్ ): ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. ఉప్పల్ నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించిన మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డి మరణం విచారకరమన్నారు. రాజిరెడ్డి ఓ నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడిగా ప్రజల మనస్సుల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని తెలిపారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ప్రకటించారు.

ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. కాగా, రాజిరెడ్డి 2009లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఉప్పల్ ఎమ్మెల్యేగా పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిపై గెలుపొందారు. 2014లో ఆయన సోదరుడు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అనంతర లక్ష్మారెడ్డి బీఆర్ఎస్‌లో చేరి 2023లో ఎమ్మెల్యేగా గెలిచారు. రాజిరెడ్డి మృతిపట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సంతాపం తెలుపుతున్నారు. రేపు మే 9వ తేదీన హబ్సిగూడ నుంచి రాజిరెడ్డి అంతిమ యాత్ర ప్రారంభం కానుందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

# తెలంగాణ సచివాలయంలో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం!



హైదరాబాద్ , 08 మే (క్రాంతి న్యూస్ ):తెలంగాణ సచివాలయంలో ఇంటర్‌నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది. గత ఐదు రోజులుగా ఇంటర్నెట్ సరిగ్గా రావడం లేదని పలు విభాగాలకు చెందిన సిబ్బంది చెబుతున్నారు. మీడియా పాయింట్ ఐఅండ్‌పీఆర్, సెక్రటేరియట్ ఎంట్రీ పాసుల జారీ, విదేశాలకు వెళ్లే వారిని ధృవీకరించే ఈ విభాగాల్లో తీవ్ర అంతరాయం కలగడంతో అధికారులు మాన్యువల్‌గా సచివాలయం పాసులు జారీ చేస్తున్నారు. అంతరాయానికి కేబుల్ వైర్లు తెగిపోవడమే కారణమని తెలుస్తోంది.

సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ఐటీ విభాగం 5 రోజులుగా మరమ్మతులు చేయడం లేదని, పలుసార్లు ఫిర్యాదు చేసినా జీఏడీ (జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్) అధికారులు పట్టించుకోవడం లేదని సిబ్బంది వాపోతున్నారు. ఏకంగా సచివాలయంలోనే ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలగడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

# అపార్టుమెంట్‌లో అగ్నిప్రమాదం.. కొరియోగ్రాఫర్ మృతి



గండిపేట , 08 మే (క్రాంతి న్యూస్ ): గండిపేట మండలం పుప్పాలగూడలో అపార్టుమెంట్ నాలుగో అంతస్తులో జరిగిన అగ్నిప్రమాదంలో పొగతో ఊపిరాడక ఓ కొరియోగ్రాఫర్ ఊపిరాడక మృతి చెందాడు. నార్సింగి పోలీసుల వివరాల ప్రకారం... వరంగల్ జిల్లాకు చెందిన పోరేటి వీరేందర్‌రెడ్డి(39) సినీ పరిశ్రమలో కొరియోగ్రాఫర్‌గా చేస్తున్నాడు. అతని తండ్రి పోరేటి ప్రకాష్‌రెడ్డి మాజీ సైనికుడు. పుప్పాలగూడ శ్రీనగర్‌కాలనీ కుతుబ్ ఆర్కేడ్ అపార్టుమెంట్ 301 ఫ్లాట్‌లో ఉంటున్నాడు. మంగళవారం రాత్రి వీరేందర్‌రెడ్డి పడక గదిలో నిద్రించగా.. అతని తండ్రి ప్రకాష్‌రెడ్డి, తల్లి విజయ, సోదరుని పిల్లలు పక్క గదిలో పడుకొన్నారు. బుధవారం తెల్లవారుజామున 2.30 గంటలకు వీరందర్‌రెడ్డి ఏసీలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా గదిలో మంటలు, పొగలు రావడాన్ని గమనించిన పక్క ఫ్లాట్ వారు వెంటనే 100కు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేసి వీరేందర్‌రెడ్డిని బయటికి తీసుకొచ్చి సీపీఆర్ చేసినా ఫలితం లేకుండాపోయింది. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

కలిసి ఉందామనుకునేలోపే

వీరేందర్‌రెడ్డి పెళ్లి వైజాగ్‌కు చెందిన యువతితో ఆరేళ్ల క్రితం జరిగినట్లు బంధువులు తెలిపారు. కొంత కాలంగా దంపతులు దూరంగా ఉంటూ.. ఇటీవల రాజీ చేసుకొని కలిసి ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. అంతలోనే ప్రమాదం జరగడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# ఇవి తింటే రోగాలు మాయం అవుతాయా

హెల్త్ న్యూస్ , 07 మే (క్రాంతి న్యూస్ ): పాలు తాగడం శరీరానికి మేలు చేసే అలవాటు. ఇందులో విటమిన్-డి తో పాటు ప్రోటీన్లు, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకలకు బలాన్ని ఇస్తాయి. నిత్యం పాలను తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. నారింజలో సహజంగా విటమిన్ డి ఉండదు. అయితే ప్రస్తుతం మార్కెట్లో లభించే కొన్ని ఫోర్టిఫైడ్ ఆరెంజ్ జ్యూస్‌లు విటమిన్ డి తో ప్రత్యేకంగా తయారవుతుంటాయి. ఇవి తరచుగా తీసుకుంటే శరీరానికి అవసరమైన విటమిన్ డి అందే అవకాశం ఉంటుంది. అలాగే నిత్యం తాజా నారింజ పండును తినడం వల్ల శరీరానికి ఇతర ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. ఇది విటమిన్ డి లోపం రాకుండా సహాయపడుతుంది.




పెరుగు తినటం శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. దీనిలో సహజంగా విటమిన్ డి ఉంటుందనడంలో సందేహం లేదు. ఇది జీర్ణక్రియకు బాగా ఉపయోగపడుతుంది. రోజు పెరుగు తీసుకుంటే శక్తి, ఆరోగ్యం నిలబడతాయి.

సాల్మన్, ట్యూనా, మాకేరెల్ వంటి చేపలలో విటమిన్ డి మంచి స్థాయిలో ఉంటుంది. ఇవి ఒమేగా ఫ్యాటీ ఆసిడ్స్, ప్రోటీన్లతో నిండిపోయి శరీరానికి పుష్కలంగా బలం ఇస్తాయి. వారంలో రెండు మూడు సార్లు చేపలు తీసుకోవడం ద్వారా విటమిన్ డి లోపం తగ్గుతుంది.

గుడ్డులోని పచ్చసొనను తీసుకోవడం వల్ల శరీరానికి విటమిన్ డి అందుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో సూర్యరశ్మి తక్కువగా లభించేటప్పుడు పచ్చసొన తినటం చాలా ఉపయోగకరం. ఇది శరీర బలాన్ని పెంచడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్, గోధుమలు, జొన్నలు వంటి తృణధాన్యాలు శక్తిని ఇచ్చే విధంగా పనిచేస్తాయి. ఇవి విటమిన్ డి కు కూడా సహాయపడతాయి. ఉదయం అల్పాహారంలో వీటిని చేర్చడం వల్ల శక్తి, పోషణ రెండూ అందుతాయి.

పాలతో చేసిన పదార్థాలు కూడా విటమిన్ డి అందించగలవు. జున్ను, చీజ్, స్విస్ చీజ్ వంటివి పాళ్లల్లో కొద్ది మోతాదులో తీసుకుంటే శరీరానికి ఉపయోగపడతాయి. వీటిలో సహజంగా విటమిన్ డి ఉంటుంది.

పాలు తాగలేని వారికి సోయా, బాదం, ఓట్స్ పాలు ఒక మంచి ప్రత్యామ్నాయంగా ఉంటాయి. ఇవి కూడా విటమిన్ డి తో ఫోర్టిఫైడ్‌గా అందుబాటులో ఉంటాయి. వీటిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల శరీరానికి కావలసిన విటమిన్ డి అందుతుంది.

ప్రతిరోజూ ఈ పదార్థాలను ఆహారంలో భాగంగా తీసుకుంటే శరీరం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా విటమిన్ డి లోపం కూడా తలెత్తదు. అలాగే సూర్యకాంతిని తగినంతగా పొందడం ద్వారా ఈ విటమిన్‌ను సహజంగా పొందవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే సులభమైన అలవాట్లతో శ్రద్ధ తీసుకోవాలి.

# మలబద్ధకానికి కారణమయ్యే టీలు.. సిగరెట్లు..!



హెల్త్ న్యూస్ ,08 మే (క్రాంతి న్యూస్ ): కొంతమందికి టీ తాగుతూనే సిగరెట్ ఊదడం గొప్ప రిలాక్స్‌గా ఉంటుంది. అయితే అతిగా టీ సేవించడం, ధూమపానం చేయడం మంచిది కాదంటున్నారు వైద్యులు. టీ ఎక్కువగా తాగితే ఎక్కువగా మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది. ఫలితంగా డీహైడ్రేషన్‌కు గురవుతారు. శరీరంలో తగినన్ని నీళ్లు లేకపోవడంతో మలబద్ధకం సమస్య తలెత్తుతుంది. కాబట్టి టీ మితంగానే తీసుకోవాలి. ఇక ధూమపానం సంగతి చెప్పనక్కర్లేదు. పొగ తాగడం ఆహార నాళం, పొట్ట వ్యవస్థ మొత్తానికి చేటు చేస్తుంది. అతి ధూమపానం పొట్టకు మంచి చేసే సూక్ష్మక్రిముల మనుగడకు ఆటంకాలు సృష్టిస్తుందట. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అంతేకాదు పొగాకులో ఉండే నికోటిన్ పేగుల్లో రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుందట. అలా వాటి పనితీరును దెబ్బతీస్తుంది. కాలక్రమంలో ఇది పేగుల్లో మంటకు దారితీసి పేగుల లైనింగ్‌ను ధ్వంసం చేస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు, మలబద్ధకం ముప్పు పొంచి ఉంటుందట.

కాబట్టి.. టీ, కాఫీలు తాగడంపై పరిమితులు విధించుకోవాలి. తగినన్ని నీళ్లు తాగాలి. పొట్టకే కాదు శరీర ఆరోగ్యానికి చేటుచేసే ధూమపానాన్ని పూర్తిగా వదిలిపెట్టాలి. పండ్లు, కూరగాయలు, ఫైబర్ సమృద్ధిగా ఉన్న ఆరోగ్యకరమైన ఆహార విధానాన్ని అలవర్చుకోవాలి. దినచర్యలో వ్యాయామాన్ని భాగం చేసుకోవాలి.

# అతి మూత్ర వ్యాధి ఎందుకు వస్తుంది

హెల్త్ న్యూస్ ,08 మే (క్రాంతి న్యూస్ ): మన శరీరంలో ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు బయటకు పంపేందుకు కిడ్నీలు ఎంతగానో శ్రమిస్తుంటాయి. రక్తాన్ని నిరంతరాయంగా వడబోస్తూ అందులో ఉండే వ్యర్థాలను మూత్రం ద్వారా బయటకు పంపుతాయి. అందుకనే నీళ్లను అధికంగా తాగాలని, మూత్ర విసర్జన క్రమం తప్పకుండా చేయాలని వైద్యులు చెబుతుంటారు. అయితే కొందరికి పలు కారణాల వల్ల తరచూ మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో తరచూ మూత్ర విసర్జనకు నిద్ర లేవాల్సి వస్తుంది. ఇది నిద్రకు ఆటంకం కలగజేస్తుంది. దీంతో శరీరంపై ఒత్తిడి పడుతుంది. అయితే ఎవరిలో అయినా సరే మూత్ర విసర్జన అధికంగా అవుతుంది అంటే అందుకు పలు కారణాలు ఉంటాయి. వాటిని గుర్తించి చికిత్స తీసుకుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు.



యూటీఐ ఉంటే..

మూత్రాశయ ఇన్‌ఫెక్షన్ (యూటీఐ) ఉన్నవారిలో తరచూ మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. ఈ సమస్య ఎక్కువగా స్త్రీలలో కనిపిస్తుంది. తరచూ మూత్ర విసర్జన చేయడంతోపాటు మూత్రం విసర్జించినప్పుడు మంట, నొప్పి కూడా ఉంటాయి. ఈ లక్షణాలు ఉంటే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్ వచ్చిందని అనుమానించాలి. వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకోవాలి. దీంతో అతి మూత్ర విసర్జన తగ్గుతుంది. అలాగే కొందరికి మూత్రాశయం అతిగా స్పందిస్తుంటుంది. దీన్నే ఓవర్ యాక్టివ్ బ్లాడర్ అంటారు. అంటే మూత్రాశయం పూర్తిగా నిండకపోయినా మూత్రం వెళ్లాల్సి వస్తుంది. దీని వల్ల తరచూ మూత్ర విసర్జన చేస్తారు. వైద్య పరీక్షల ద్వారా ఈ వ్యాధిని కూడా నిర్ధారించవచ్చు.


పురుషుల్లో అయితే..

పురుషుల్లో వయస్సు పెరిగే కొద్దీ ప్రోస్టేట్ గ్రంథి పరిమాణం పెరుగుతుంది. ఇది మూత్రాశయంపై ఒత్తిడిని కలగజేస్తుంది. దీంతో తరచూ మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు లేదా పురుషులు ఎవరైనా సరే షుగర్ వ్యాధితో బాధపడుతుంటే రాత్రి పూట మూత్ర విసర్జనకు ఎక్కువ సార్లు నిద్ర లేవాల్సి వస్తుంది. కనుక అతి మూత్ర వ్యాధి ఉందంటే షుగర్ ఉందేమో చెక్ చేయించుకోండి. ఒక వేళ మీకు షుగర్ లేకపోయినా మూత్రం అతిగా వస్తుంది అంటే ఇతర ఏమైనా కారణాలు అయి ఉంటాయని భావించాలి. అలాగే గర్భిణీలకు 3 నెల నుంచి గర్భాశయం పరిమాణం పెరిగే కొద్దీ మూత్రాశయంపై ఒత్తిడి పెరిగి అతిగా మూత్రం వచ్చేలా చేస్తుంది. ఈ సమస్య ఉంటే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని అందుకు అనుగుణంగా మందులను వాడాలి.


చిట్కాలు పాటించవచ్చు..

పెయిన్‌ఫుల్ బ్లాడర్ సిండ్రోమ్ అనే వ్యాధి బారిన పడిన వారిలోనూ అతి మూత్ర వ్యాధి వస్తుంది. కొన్ని రకాల మందులను వాడడం, ద్రవాహారం అతిగా తీసుకోవడం, కెఫీన్ లేదా మద్యం అతిగా సేవించడం, ఆందోళన, కంగారు ఉండడం, కిడ్నీ స్టోన్లు లేదా నాడీ సంబంధ వ్యాధులు ఉన్నా కూడా అతి మూత్ర వ్యాధి వస్తుంది. కనుక డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుంటే అసలు సమస్య ఎక్కడ ఉందో గుర్తించవచ్చు. అందుకు అనుగుణంగా మందులను వాడితే సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక ఈ సమస్యకు డాక్టర్లు ఇచ్చే మందులను వాడడంతోపాటు పలు ఇంటి చిట్కాలను పాటించినా కూడా ఉపయోగం ఉంటుంది. గుమ్మడికాయ విత్తనాలు, క్రాన్ బెర్రీలు, ఉసిరికాయలు లేదా వాటి జ్యూస్, తులసి ఆకులు వంటి వాటిని తీసుకుంటుంటే ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు.

# మండు వేసవిలో ఫ్రిడ్జ్ వాటర్ తాగితే ఏమవుతుందో తెలుసా?



హెల్త్ న్యూస్ ,08 మే (క్రాంతి న్యూస్ ): వేసవి ఎండల్లో బయట నుంచి ఇంటికి రాగానే ఫ్రిజ్‌లో మంచి నీళ్ల బాటిల్ తీసి గటగటా తాగేస్తుంటారు. ఎండ వేడిమికి చల్లగా వుంటుందని తాగుతారు . చల్లటి నీరు జీర్ణక్రియను నెమ్మదిస్తుంది, కొంతమందికి అసౌకర్యం, ఉబ్బరం లేదా మలబద్ధకానికి దారితీస్తుంది.సున్నితమైన దంతాలు లేదా దంత సమస్యలు ఉన్నవారిలో చాలా చల్లటి నీరు దంతాల సున్నితత్వాన్ని పెంచుతుంది.చల్లటి నీరు తాగడం వల్ల రక్తపోటు తాత్కాలికంగా పెరుగుతుందని, హృదయ స్పందన రేటును కూడా ప్రభావితం చేస్తుందని చెబుతారు.చల్లని నీరు కొన్నిసార్లు సున్నితమైన గొంతు ఉన్నవారిలో శ్లేష్మం ఉత్పత్తిని పెంచుతుంది, జలుబు లేదా ఫ్లూ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది.చాలా చల్లటి నీరు తాగడం వల్ల తలనొప్పి వస్తుంది, ముఖ్యంగా మైగ్రేన్ చరిత్ర ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువ.కొంతమంది వ్యక్తులు చల్లటి నీటిని తాగిన తర్వాత వికారం లేదా శరీర ఉష్ణోగ్రత పెరుగుదలను అనుభవించవచ్చు.చల్లని ఉష్ణోగ్రతలకు సున్నితంగా ఉండే వారికి గది ఉష్ణోగ్రత లేదా కొద్దిగా చల్లటి నీరు తాగడం మంచి ఎంపిక కావచ్చు.



క్రాంతి

శుక్రవారం 09-05-2025

# క్రీడలు

epaper.krtvnews.com



## రోహిత్ రిటైర్‌మెంట్ ప్రకటన విన్నాక షాక్‌కు గురయ్యా: రహానె

స్పోర్ట్స్ న్యూస్ ,08 మే (క్రాంతి న్యూస్ ):టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు చెబుతున్నట్లు ప్రకటించి రోహిత్ శర్మ అందర్నీ సర్‌ప్రైజ్‌కు గురిచేశాడు. ఈ విషయంపై కోల్‌కతా నైట్‌రైడర్స్ సారథి అజింక్య రహానె



స్పందించాడు. తనకు ఈ విషయం ఇప్పుడే తెలిసిందని.. ఆశ్చర్యపోయినట్లు రహానె వ్యాఖ్యానించాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా ఓటమి పాలైంది. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రహానె మాట్లాడాడు.

“నాకు ఈ విషయం తెలియదు. తెలిసి నేను షాక్‌కు గురయ్యా. అప్పుడు నేను మ్యాచ్ ఆడుతున్నా. కాబట్టి దానిపై అవగాహన లేదు. కానీ, రోహిత్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అతడితో కలిసి చాన్నాళ్లు ఆడా. తొలుత మిడిలార్డర్‌లో ఆడేవాడు. తర్వాత ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. పరిస్థితులను అర్థం చేసుకొని ఆడటం అద్భుతం. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసేస్తాడు. ఇతర ప్లేయర్లూ అలాగే ఆడాలని కోరుకుంటాడు” అని రహానె వెల్లడించాడు. దేశవాళీలో ముంబయి క్రికెట్ జట్టుకు అజింక్య రహానె సారథిగా ఉన్నాడు. అతడి నాయకత్వంలోనే రోహిత్ గత రంజీ ట్రోఫీలోనూ మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే.

### వరుణ్‌కు 25 శాతం జరిమానా

కోల్‌కతా బౌలర్ వరుణ్ చక్రవర్తికి భారీ జరిమానా పడింది. మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తూ ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా విధించింది. ఆర్టికల్ 2.5 లెవల్ 1 తప్పిదానికి పాల్పడినందుకు వరుణ్‌కు ఫైన్ వేసినట్లు కమిటీ వెల్లడించింది. సీఎస్కే బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఔటై పెవిలియన్‌కు చేరుతున్నప్పుడు వరుణ్ సైగలు చేయడంతోనే జరిమానా పడినట్లు తెలుస్తోంది. “వరుణ్ చక్రవర్తి ఆర్టికల్ 2.5 లెవల్ 1 తప్పిదం చేశాడు. మ్యాచ్ రిఫరీ ఆదేశాల మేరకు అతడికి జరిమానా విధించాం. వరుణ్‌కు 25 శాతం జరిమానాతోపాటు అతడి ఖాతాలోకి ఒక డీమెరిట్ పాయింట్ చేరింది. సీఎస్కేతో మ్యాచ్‌లో కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించినట్లు నిరూపితమైంది” అని కమిటీ వెల్లడించింది.

## నితీశ్ రాణా అవుట్.. రాజస్తాన్ జట్టులోకి చిచ్చర పిడుగు

స్పోర్ట్స్ న్యూస్ ,08 మే (క్రాంతి న్యూస్ ):ఐపీఎల్-2025 ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఇప్పటికే నిష్క్రమించిన రాజస్తాన్ రాయల్స్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ బ్యాటర్ నితీశ్ రాణా గాయం కారణంగా మిగిలిన మ్యాచ్‌లన్నిటికీ దూరమయ్యాడు. రాజస్తాన్ రాయల్స్ ఫ్రాంఛైజీ ఈ విషయాన్ని గురువారం ధ్రువీకరించింది. నితీశ్ రాణా స్థానంలో సౌతాఫ్రికా బ్యాటర్ లువాన్ డ్రి ప్రిటోరియస్‌ను జట్టులోకి తీసుకున్నట్లు వెల్లడించింది. రూ. 30 లక్షల కనీస ధరతో అతడిని సొంతం చేసుకున్నట్లు తెలిపింది. కాగా 19 ఏళ్ల ప్రిటోరియస్ టీ20 ఫార్మాట్లో ఇప్పటి వరకు 33 మ్యాచ్‌లు ఆడి.. 911 పరుగులు చేశాడు. అతడి కెరీర్‌లో ఇప్పటి వరకు సాధించిన అత్యధిక వ్యక్తిగత స్కోరు 97.

### చిచ్చర పిడుగే

ఎడమచేతి వాటం బ్యాటర్ అయిన ప్రిటోరియస్.. వికెట్ కీపర్‌గా కూడా! సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో రాజస్తాన్ ఫ్రాంఛైజీ పర్ల్ రాయల్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న అతడు.. ఈ ఏడాది లీగ్‌లో అత్యధిక పరుగుల వీరుడిగా నిలిచాడు.

ఎస్ఏటీ20- 2025లో ప్రిటోరియస్ 12 మ్యాచ్‌లలో కలిపి 166కు పైగా స్ట్రైక్‌రేటుతో 397 పరుగులు సాధించాడు. సన్‌రైజర్స్ ఈస్టర్న్‌కేప్ జట్టుపై 51 బంతుల్లో 97 పరుగులు సాధించిన తీరు అతడి కెరీర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఇక కౌంటీల్లో విటలిటి బ్లాస్ట్‌తో కూడా అతడు ఒప్పందం కుదుర్చుకున్నాడు. కాగా గతేడాది అండర్-19 ప్రపంచకప్ టోర్నమెంట్లోనూ సౌతాఫ్రికా



తరఫున ప్రిటోరియస్ టాప్ రన్ స్కోరర్‌గా నిలవడం విశేషం.

### ఆది నుంచే షాకులు

ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2025లో రాజస్తాన్ రాయల్స్‌కు ఆది నుంచే షాకులు తగులుతున్నాయి. హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ గాయం కారణంగా వీల్‌చైర్ నుంచే మార్గదర్శనం చేస్తున్నాడు.

ఇక తొలి మూడు మ్యాచ్‌లకు కెప్టెన్ సంజూ శాంసన్ ఫిట్‌నెస్ లేని కారణంగా.. ఇంపాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే బరిలోకి దిగాడు. ఆ తర్వాత తిరిగి వచ్చినా గాయంతో మళ్లీ జట్టుకు దూరమయ్యాడు.

ఇక సంజూ గైర్హాజరీలో రియాన్ పరాగ్ రాజస్తాన్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా.. ఇప్పటికి రాయల్స్ ఆడిన 12 మ్యాచ్‌లలో ఏకంగా తొమ్మిది ఓడి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ సీజన్‌లో జట్టుకు ఇంకా రెండు మ్యాచ్ (చెన్నై, పంజాబ్)లు మిగిలి ఉన్నాయి. కాగా నితీశ్ రాణా ఈ సీజన్‌లో పదకొండు మ్యాచ్‌లు ఆడి 217 పరుగులు చేశాడు. అత్యధిక స్కోరు 81.

## రోహిత్ వారసుడెవరు..? శుభ్‌మన్ గిల్,బుమ్రాలో కెప్టెన్సీ పగ్గాలు దక్కేదెవరికి?

స్పోర్ట్స్ న్యూస్ ,08 మే (క్రాంతి న్యూస్ ): రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌తో జరుగనున్న టెస్ట్ సిరీస్‌కు ముందే రోహిత్ తన నిర్ణయాన్ని వెల్లడించారు. ఇంగ్లాండ్ పర్యటనలో భాగంగా టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తో 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌ని భారత జట్టు కొత్తగా ప్రారంభించనున్నది. రోహిత్ రిటైర్మెంట్ తర్వాత టీమిండియా కొత్త టెస్ట్ కెప్టెన్‌గా ఎవరికి చాన్స్ వస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఇద్దరు ప్లేయర్లు పోటీలో ఉన్నారు. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు నుంచి రోహిత్ టెస్టుల్లో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఆరు, ఏడోస్థానాల్లో బ్యాటింగ్‌కు వచ్చాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి కేఎల్ రాహుల్ ఓపెనింగ్ చేస్తున్నాడు. అయితే, ఇప్పుడు జట్టులో రోహిత్ స్థానాన్ని ఎవరితో భర్తీ చేస్తారనే చర్చ సాగుతుంది.



### తొలి అవకాశం శుభ్‌మన్ గిల్‌కే..

శుభ్‌మన్ గిల్‌కే కెప్టెన్సీ చాన్స్ దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీసీసీఐతో పాటు సెలెక్టర్లు గిల్ వైపే ఆసక్తి చూపిస్తున్నట్లుగా పలు మీడియా నివేదికలు తెలిపాయి. ఇప్పటికే వన్డేల్లో శుభ్‌మన్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యత ఇచ్చిన విషయం తెలిసిందే. సూర్యకుమార్ యాదవ్ అందుబాటులో లేని సమయాల్లో శుభ్‌మన్ గిల్ టీ20 కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ క్రమంలో మొదటి అవకాశం గిల్‌కు దక్కే అవకాశం ఉందని అంచనా. రాబోయే ప్రపంచ టెస్ట్ చాంపియన్ షిప్ సైకిల్‌ని దృష్టిలో పెట్టుకొని జట్టును తీర్చిదిద్దాలని హెడ్‌కోచ్ గంభీర్ కృతనిశ్చయంతో ఉన్నాడు. ఈ క్రమంలో యువ ప్లేయర్‌నే కెప్టెన్‌గా తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. కెప్టెన్ అయితే, మూడోస్థానంలో బ్యాటింగ్ చేయడం ఖాయమని పేర్కొన్నారు. మూడోస్థానంలో శుభ్‌మన్ గిల్‌కు అన్ని ఫార్మాట్లలో మంచి రికార్డు ఉంది. గిల్ 32 మ్యాచ్‌ల్లో 35.05 సగటుతో 1,893 పరుగులు చేశాడు. ఇందులో ఐదు సెంచరీలు, ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గిల్‌ను కెప్టెన్‌గా నియమించడానికి రెండవ కారణం ఫిట్‌నెస్. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న ఆటగాళ్లలో ఫిట్‌గా ఉన్న ప్లేయర్‌లలో ఒకడు. టీమిండియా ఆడిన అన్ని మ్యాచులకు అందుబాటులో ఉన్నాడు.

### బుమ్రాకు అవకాశం..

భారత టెస్ట్ జట్టు కెప్టెన్సీ రేసులో ఉన్న మరో ప్లేయర్ జస్ప్రీత్ బుమ్రా. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా తొలి మ్యాచ్ గెలిచింది. ఈ మ్యాచ్‌లో బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో ఫిట్‌గా ఉండి బౌలింగ్ చేసి ఉంటే.. టీమిండియా ఆ టెస్ట్ గెలిచి సిరీస్‌ను సమం చేసే అవకాశం ఉండేది. బుమ్రా ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్‌లో ఒకడు. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా తన కెప్టెన్సీ ప్రశంసలు అందుకున్నాడు. సునీల్ గవాస్కర్‌తో సహా చాలా మంది దిగ్గజాలు బుమ్రాను రెగ్యులర్ టెస్ట్ కెప్టెన్‌గా చేయాలని డిమాండ్ చేశారు. బుమ్రా తరుచూ గాయాల బారినపడడం ప్రతికూలంగా మారింది. ఆస్ట్రేలియా పర్యటనలో గాయం కారణంగా దాదాపు నాలుగు నెలలు క్రికెట్‌కు దూరం కావాల్సి వచ్చింది. వెన్నునొప్పి సమస్యతో ఇబ్బందిపడ్డ విషయం తెలిసిందే. కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరిస్తే ప్రతీ మ్యాచ్‌కు అందుబాటులో ఉండాల్సిందే. ఈ క్రమంలో బీసీసీఐ, సెలెక్టర్లు ఈ రిస్క్ తీసుకునేందుకు ఆసక్తి చూపించకపోవచ్చు. మాజీలు సైతం కీలక మ్యాచ్‌లకు అందుబాటులో ఉండేలా చూడాలని.. పనిభారం పడకుండా చూడాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో బుమ్రా కంటే గిల్ వైపే బీసీసీఐ ఆసక్తి చూపే అవకాశం ఉంది.

### రోహిత్ ప్లేస్‌లో టెస్టుల్లో సుదర్శన్‌కు ఛాన్స్..

టెస్టుల్లో రోహిత్ ప్లేస్‌లో ఎవరితో భర్తీ చేయనున్నారనే చర్చ సాగుతుంది. ప్రస్తుతం డొమెస్టిక్ క్రికెట్‌లో చాలా మంది స్టార్ ప్లేయర్లు ఉన్నారు. ఇందులో శ్రేయాస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, తమిళనాడుకు చెందిన 23 ఏళ్ల యువ ఆటగాడు సాయి సుదర్శన్ సైతం ఉన్నారు. ఈ ముగ్గురిలో ఒకరికి చాన్స్ దక్కనున్నది. సాయి సుదర్శన్ ఐపీఎల్‌లో తన బ్యాటింగ్‌తో అందరి ప్రశంసలు అందుకున్నాడు. దిగ్గజ ప్లేయర్స్ సైతం అభినందించారు. ఈ క్రమంలో భారత్ తరఫున టెస్టులు ఆడే అవకాశాలున్నాయి. సుదర్శన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 29 మ్యాచుల్లో 39.93 సగటుతో 1957 పరుగులు చేశాడు. ఇందులో ఏడు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా దింపే అవకాశం ఉంది. టీమ్ మేనేజ్‌మెంట్ రోహిత్ స్థానంలో రాహుల్ మిడిల్ ఆర్డర్‌లో పంపి.. సుదర్శన్, యశస్వి జైస్వాల్‌ని ఓపెనర్‌గా పంపొచ్చు. ప్రస్తుత ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున సాయి సుదర్శన్ భారీగానే పరుగులు చేశాడు. ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో కొనసాగుతున్నాడు. శ్రేయాస్ దేశీయ క్రికెట్‌లో చాలా పరుగులు చేశాడు. యశస్వి, రాహుల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తే శ్రేయాస్‌కు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు పంపేందుకు అవకాశం ఉంది.

# సినిమా న్యూస్



## అమెరికాలో 'కన్నప్ప' ప్రచారం



మంచు విష్ణు టైటిల్ రోల్‌ని పోషిస్తున్న భక్తిరస ప్రధాన చిత్రం 'కన్నప్ప'. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకుడు. ఈ చిత్రంలో మోహన్‌లాల్, మోహన్‌బాబు, అక్షయ్‌కుమార్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర తారలు భాగమవుతున్నారు. జూన్ 27న పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నెల 8న అమెరికా న్యూజెర్సీలో ఈ సినిమా ప్రమోషన్స్‌కు శ్రీకారం చుట్టబోతున్నారు మంచు విష్ణు. ఆ తర్వాత డల్లాస్, టెక్సాస్, శాన్‌ఫ్రాన్సిస్కోల్లో అభిమానులను కలుసుకొని ప్రచార కార్యక్రమాల్ని నిర్వహిస్తారు. ఓవర్సీస్‌లో కూడా భారీ స్థాయిలో చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే భక్తిరస కావ్యమిదని, పాటలకు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని చిత్రబృందం పేర్కొంది. మంచు మోహన్‌బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## మాతృత్వపు ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా: దీపికా పదుకొణె



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది సెప్టెంబర్‌లో ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాతృత్వపు ప్రయాణం గురించి పలు విషయాలు పంచుకున్నారు. నెలలు నిండేకొద్దీ ఎంతో కష్టంగా అనిపించినట్లు చెప్పారు.

"మాతృత్వపు ప్రయాణంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా. ముఖ్యంగా 8, 9 నెలల్లో చాలా కష్టంగా అనిపించింది. నా కుటుంబం, స్నేహితులు ఎప్పుడూ నాతోనే ఉండడం నేను చేసుకున్న అదృష్టంగా భావిస్తాను. నా బిడ్డకు పేరు పెట్టడం కోసం ఎంతో పరిశీలించాను. 'దువా' అని నిర్ణయించా. ఈ పేరుకు అర్థం ఏంటని చాలామంది అడుగుతుంటారు. 'దువా' అంటే ప్రార్థన అని అర్థం" అని చెప్పారు. ఇక ఇటీవల కూడా దీపికా తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి మాట్లాడారు. "ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి" అని చెప్పారు.

## రాజమౌళి సినిమా తర్వాత?



ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో నటిస్తున్నారు అగ్ర హీరో మహేష్‌బాబు. రెండు షెడ్యూల్స్ పూర్తి చేసిన చిత్రబృందం ఇటీవలే కొంచెం బ్రేక్ తీసుకుంది. జూన్‌లో మరో షెడ్యూల్‌ను మొదలుపెడతారని సమాచారం.

ఇదిలావుండగా రాజమౌళి సినిమా అనంతరం మహేష్‌బాబు ప్రాజెక్ట్ ఏమిటి? ఏ దర్శకుడికి ఛాన్స్ ఇవ్వబోతున్నారు? అనే విషయాలు ఆసక్తికరంగా మారాయి. తాజా సమాచారం ప్రకారం 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మహేష్‌బాబు సినిమా చేస్తారని సమాచారం. మహేష్‌బాబు 'వన్' సినిమాకు బుచ్చిబాబు సహాయ దర్శకుడిగా పనిచేశారు. అప్పటి నుంచే ఇద్దరికి సాన్నిహిత్యం ఉంది. 'ఉప్పెన' రిలీజ్ తర్వాత బుచ్చిబాబు వర్క్‌ని బాగా నచ్చడంతో 'మంచి కథ సిద్ధం చేసుకో. సినిమా చేద్దాం' అని మాటిచ్చారట మహేష్‌బాబు. ప్రస్తుతం రామ్‌చరణ్‌తో 'పెద్ది' చిత్రాన్ని చేస్తున్నాడు బుచ్చిబాబు. ఇది పూర్తయిన వెంటనే మహేష్‌బాబుతో సినిమా చేసే అవకాశం ఉందంటున్నారు. రాజమౌళి-మహేష్‌బాబు సినిమా పూర్తవడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందని, ఆలోగా బుచ్చిబాబు స్క్రిప్ట్‌తో సిద్ధంగా ఉంటారని ఫిల్మ్‌నగర్ టాక్. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రం వచ్చే ఏడాది మార్చిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

## ఎవరినీ సాయం అడగాలనుకోలేదు – సమంత



తన నిర్మాణ సంస్థ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్'లో రూపొందిన తొలి సినిమా 'శుభం' ప్రచారంలో సమంత బిజీగా ఉన్నారు. మే 9న ఈ సినిమా విడుదల కానుంది. ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె వరుస ఇంటర్వ్యూలు ఇవ్వడంతో ఆమె పేరు ట్రెండ్ అవుతోంది. తన తర్వాతి సినిమా గురించి తాజాగా మాట్లాడారు. అలాగే ఆమె పంచుకున్న కొన్ని ఫొటోలు నెటిజన్‌లను ఆకర్షిస్తున్నాయి.

సమంత కొత్త ప్రాజెక్ట్‌ను ప్రకటించి ఏడాది దాటింది. గతేడాది ఆమె పుట్టినరోజు నాడు 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించారు. తాజాగా ఆ చిత్రంపై అప్‌డేట్ ఇచ్చారు. జూన్ నుంచి ఆ సినిమా సెట్స్ పైకి వెళ్లనున్నట్లు తెలిపారు. దీనితర్వాత వరుస ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకులను అలరించనున్నారు. దీంతో ఆమె తెలుగులో మరోసారి స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

**అందుకే అతిథి పాత్ర..**

'శుభం'లో సమంత అతిథి పాత్రలో కనిపించనున్నారు. దీని గురించి ఆమె మాట్లాడుతూ.. "నేను శుభంలో అతిథి పాత్ర పోషించాల్సింది కాదు. కానీ నిర్మాతగా నా తొలి చిత్రం కోసం నేను ఎవరినీ సాయం అడగాలనుకోలేదు. అందుకే నేనే నటించాను. సినిమాను ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లే బాధ్యతను కూడా నేనే తీసుకున్నాను. రిలీజ్ వరకు మాత్రమే ప్రచారం చేస్తాను. తర్వాత సినిమా పూర్తిగా ప్రేక్షకుల చేతుల్లో ఉంటుంది" అని చెప్పారు.



## భారతీయ ప్రతిభకు దక్కాల్సిన అర్హత ఇది!- జాన్వీ కపూర్

ఫ్యాషన్ రంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే మెట్‌గాలాలో ఇటీవలే బాలీవుడ్ అగ్రకథానాయకుడు షారుక్ ఖాన్, ప్రియాంక చోప్రా, కియారా అద్వాణీ, దిల్జీత్ దోసాంజ్ లాంటి సినీతారలు మెరిసిన సంగతి తెలిసిందే. అయితే కొంత మంది ఫ్యాషన్ అభిమానులు వారి దుస్తులను ప్రశంసించగా.. మరికొందరు విమర్శిస్తూ నెట్టింట్లో పోస్టులు పెడుతున్నారు. తాజాగా దీనిపై బాలీవుడ్ నాయిక జాన్వీ కపూర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఓ పోస్ట్ పెట్టింది. "ఇది చాలా మంచి సమయం. మన చేతి వృత్తుల వారు, డిజైనర్లు ప్రపంచంలోనే అత్యుత్తములు. వారు మెట్ గాలా లాంటి ప్రపంచ వేదికపై వెలుగులోకి రావడానికి అర్హులు. ఈ వేదికపై భారతీయ ప్రతిభను చూసి బాధపడే బదులు.. చివరకు మనకు దక్కాల్సిన అర్హతను పొందుతున్నందుకు సంతోషంగా ఉంటే తప్పేంటి? మా దుస్తులు అత్యంత అద్భుతమైనవని నేను చెప్పాలనుకుంటున్నా"అని అంది. భారతీయ కళాకారుల గుర్తింపు గురించి మాట్లాడుతూ.. "దశాబ్దాలుగా మన చేతివృత్తుల వారి పనిని మన దేశం నుంచి ఎగుమతి చేసి ప్రపంచ వేదికలపై ప్రదర్శిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి క్రెడిట్ లేకుండా పోయింది. ఇప్పుడు మన కళాకారులకు వారి పనిని ప్రదర్శించే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంది. మెట్‌గాలా వేదికపై మనవాళ్లను చూడడం గౌరవంగా భావిస్తున్నా" అని చెప్పింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com